RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

**తెలంగాణ మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి బీకాన్ స్ట్రాటజిస్ సొల్యూషన్స్ & రీసెర్చ్ సర్వే రిపోర్ట్..**

మున్సిపాలిటీలు:

కాంగ్రెస్ - 80 నుంచి 85

బీఆర్ఎస్ - 8 నుంచి 10

బీజేపీ - 4 నుంచి 6

ఇతరులు - 21



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :287 గురువారం ఫిబ్రవరి 12, 2026, పేజీలు -20 వెల :5/-

# కొడంగల్ లో ఓటేసిన సీఎం..

- మధిరలో డిప్యూటీ సీఎం
- మున్సిపల్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకుంటున్న ప్రముఖులు
- మంచిర్యాలలో మంత్రి వివేక్ వెంకటస్వామి
- కేంద్రమంత్రి బండి సంజయ్

సాయంత్రం 5 గంటలకు ముగియనున్న పోలింగ్





తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణలోని 116 మున్సిపాలిటీలలో ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ కొనసాగుతోంది. పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకుం టున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ లో ఓటు వేశారు. వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ జడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ కు వెళ్లి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన హైదరాబాద్‌కు తిరిగి బయల్దేరారు. -మిగతా2లో

# కాంగ్రెస్ ప్రభంజనం ఖాయం...



- ‑మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం స్థానాలు గెలుస్తామని కాంగ్రెస్ ధీమా
- ‑సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనకే ప్రజల మద్దతు అని వెల్లడి
- ‑ఆరు గ్యారంటీల అమలు సానుకూలంగా పనిచేసిందన్న మహేశ్ గౌడ్

పట్టణ ఓటర్లు కాంగ్రెస్ వైపే ఉన్నారని స్పష్టం

ఓటర్లు మావైపే నిలిచారు: మహేశ్ కుమార్ గౌడ్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించనుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 90 శాతం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 2



## హైదరాబాద్‌లో వెయ్యి కోట్ల విలువైన భూములను

# కాపాడిన హైడ్రా

- హైదరాబాద్‌లో రూ.1,003 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కాపాడిన హైడ్రా
- జూబ్లీహిల్స్‌లో రూ.3 కోట్ల విలువైన పార్కు స్థలం స్వాధీనం, అక్రమ నిర్మాణం కూల్చివేత
- ఖానామెట్‌లో రూ.1,000 కోట్ల విలువైన 5 ఎకరాల భూమికి ఫెన్సింగ్ ఏర్పాటు
- ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించిన అధికారులు
- కబ్జాదారులపై కేసులు నమోదు చేసి, భూములకు రక్షణ కల్పించిన హైడ్రా

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైదరాబాద్ మహానగరంలో అత్యంత విలువైన ప్రభుత్వ భూములపై కన్నేసిన కబ్జాకోరులపై 'హైడ్రా' ఉక్కుపాదం మోపుతోంది. నగరంలోని అత్యంత ఖరీదైన ప్రాంతాలైన జూబ్లీహిల్స్, ఖానామెట్‌లలో జరిగిన రెండు వేర్వేరు కబ్జా యత్నాలను భగ్నం చేసింది. ఈ చర్యల ద్వారా సుమారు రూ. 1,003 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను కాపాడినట్లు అధికారులు తెలిపారు. హైడ్రా 2

# సొమ్ములు మావి.. గొప్పలు మీవా?

## కేంద్రంపై మంత్రి తుమ్మల ఫైర్



- ‑తెలంగాణపై కేంద్రం తీవ్ర ఆర్థిక వివక్ష చూపుతోందన్న మంత్రి తుమ్మల
- ‑రాష్ట్రం నుంచి రూ.1.33 లక్షల కోట్లు తీసుకుని ఇచ్చింది రూ.51 వేల కోట్లేనని విమర్శ
- ‑ఆదాయం ఇచ్చే దక్షిణాది రాష్ట్రాలపై
- ‑కేంద్రం చిన్నచూపు చూస్తోందని ఆరోపణ
- ‑ఇది ఆర్థిక సమస్య కాదు, రాజకీయ కక్ష సాధింపేనని వ్యాఖ్య

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం తెలంగాణతో పాటు దక్షిణాది రాష్ట్రాలపై తీవ్ర ఆర్థిక వివక్ష చూపుతోందని, ఇది సమాఖ్య స్ఫూర్తిపై చేస్తున్న దాడి అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. "సొమ్ములు మావి గొప్పలు మీవా?" అంటూ కేంద్ర వైఖరిని ప్రశ్నించిన ఆయన, రాష్ట్రం చెల్లించే పన్నులకు, కేంద్రం తిరిగి ఇచ్చే నిధులకు మధ్య భారీ వ్యత్యాసం ఉందని గణాంకాలు సహా వివరించారు. మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, 2024-25లో తెలంగాణ నుంచి పన్నుల రూపంలో రూ. 1,33,208 కోట్లు కేంద్రానికి వెళ్తే, కేంద్ర పథకాలతో కలిపి తిరిగి రాష్ట్రానికి వచ్చింది కేవలం రూ.51,725 కోట్లు మాత్రమేనని పార్లమెంట్ సాక్షిగా కేంద్రమే ఒప్పుకుందని తెలిపారు. 2

# మూడు కార్పోరేషన్లుగా హైదరాబాద్

## జలమండలి పరిధి విస్తరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

## జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జలమండలి పరిధిని విస్తరిస్తూ తెలంగాణ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీతో పాటు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(సీఎంసీ), మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్(ఎంఎంసీ)గా విభజించింది. ఈ క్రమంలోనే మూడు కార్పొరేషన్లకు కమిషనర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్ కొనసాగుతుండగా.. సైబరాబాద్‌కు శ్రీజన, మల్కాజ్‌గిరి వినయ్




కృష్ణారెడ్డిలను రాష్ట్ర సర్కార్ నియమించింది.కాగా.. ఓఆర్ఆర్ పరిధిలో నీటి సరఫరా, సివరేజ్ నిర్వహణను జీహెచ్ఎంసీ నుంచి జలమండలికి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. నీటి సరఫరా, మురుగు వ్యవస్థలతో పాటు సంబంధిత -మిగతా2లో

# ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్

## సాయంత్రం క్యూలో ఉన్న వారికి ఓటింగ్ అవకాశం

## చెదురుమొదురు ఘటనలు మినహా ప్రశాంతం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** చెదురుమొదురు ఘటనలు మినహా తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగిసింది. సాయంత్రం 5 గంటల లోపు క్యూలో నిలుచున్న వారికి మాత్రమే అధికారులు ఓటు వేసే అవకాశం ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు పోలింగ్ పూర్తయింది. రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడా చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ నెల 13న ఓట్లు లెక్కింపు ఉంటుందని, 16న కార్పొరేషన్ల మేయర్, డిప్యూటీ -మిగతా2లో




# 'డిజిటల్ అరెస్ట్' పేరుతో రూ.1.07 కోట్ల మోసం..

- మోసానికి సహకరించిన ఢిల్లీకి చెందిన ముగ్గురు సభ్యుల అరెస్ట్
- ముంబై పోలీసులమంటూ బెదిరించి డబ్బులు కాజేసిన సైబర్ నేరగాళ్లు
- అమాయకుల బ్యాంకు ఖాతాలను వాడుకొని మోసాలకు పాల్పడుతున్న ముఠా
- అపరిచితులకు బ్యాంకు ఖాతాలు ఇవ్వొద్దని పోలీసుల హెచ్చరిక

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** డిజిటల్ అరెస్ట్ పేరుతో నగరానికి చెందిన ఒక వ్యక్తిని భయపెట్టి రూ. 1.07 కోట్లు కాజేసిన సైబర్ మోసంలో కీలకపాత్ర పోషించిన ముగ్గురు సభ్యులను అరెస్ట్ చేసినట్లు హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ డీసీపీ వి. అరవింద్ బాబు తెలిపారు. నిందితులు ఢిల్లీకి చెందినవారని, వీరు మోసగాళ్లకు బ్యాంకు ఖాతాలను సరఫరా చేస్తూ ఈ నేరానికి సహకరించారని ఆయన వెల్లడించారు.ఇటీవల నగరానికి చెందిన బాధితుడికి ఫోన్ చేసిన సైబర్ నేరగాళ్లు తాము ముంబై క్రైమ్



బ్రాంచ్ అధికారులమని పరిచయం చేసుకున్నారు. అతని ఆధార్ కార్డు, ఫోన్ నంబర్‌పై మనీ -మిగతా2లో

# విడుదలైన టీఎస్ టెట్ ఫలితాలు..

- ‑విడుదలైన టీఎస్ టెట్ జనవరి 2026 ఫలితాలు
- ‑మొత్తం 51.37 శాతం మంది అభ్యర్థుల ఉత్తీర్ణత
- ‑పరీక్ష రాసిన ప్రభుత్వ ఉపాధ్యాయుల్లో 57.76 శాతం మంది అర్హత
- ‑ఉద్యోగం నిలుపుకోవాలంటే టెట్ పాసవ్వాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలు
- ‑అర్హత సాధించని టీచర్లకు ఇంకా మిగిలి ఉన్న అవకాశం



తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష జనవరి 2026 ఫలితాలు విడుదలయ్యాయి.

# ప్రపంచ దేశాలకు పోటీగా భారత్ స్వదేశీ ఏఐ




## దేశాల మధ్య శక్తి పోరాటంగా మారిన ఏఐ

## డిజిటల్ ప్రపంచంపై ఆధిపత్యం కోసం పోటీ

## 'సర్వం ఏఐ'ని రూపొందిస్తున్న భారత్


**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కృత్రిమ మేధస్సు (ఏఐ) ఇప్పుడు కేవలం టెక్నాలజీ మాత్రమే కాదు... ఇది దేశాల మధ్య శక్తి పోరాటంగా మారింది. ఎవరు అత్యాధునిక ఏఐ వ్యవస్థలను తయారు చేస్తారు? ఎవరి నియంత్రణలో భవిష్యత్ డిజిటల్ ప్రపంచం ఉంటుంది? అన్న ప్రశ్నల చుట్టూ ప్రపంచ శక్తులు పోటీ పడుతున్నాయి. అమెరికా, చైనా, యూరప్, భారత్... ఈ నాలుగు శక్తులు నాలుగు విధానాలతో ముందుకు సాగుతున్నాయి. తాజాగా -మిగతా2లో

# భారత మ్యాప్‌పై యూ-టర్న్...

- ‑ వివాదాస్పద పోస్ట్‌ను తొలగించిన అమెరికా
- ‑పీవోకే, అక్సాయి చిన్‌లతో కూడిన భారత మ్యాప్‌ను పోస్ట్ చేసిన అమెరికా
- ‑భారత్‌తో వాణిజ్య ఒప్పందం ప్రకటనలో ఈ మ్యాప్‌ను జత చేసిన యూఎస్టీఆర్
- ‑సోషల్ మీడియాలో తీవ్ర చర్చ జరగడంతో పోస్ట్ తొలగింపు
- ‑వివరణ ఇవ్వకుండానే పోస్ట్‌ను డిలీట్ చేసిన అమెరికా ఏజెన్సీ

అమెరికా విధానంలో మార్పు వచ్చిందన్న ఊహాగానాలకు తెర

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** భారత్‌కు సంబంధించిన ఓ వివాదాస్పద సోషల్ మీడియా పోస్ట్‌ను యునైటెడ్ స్టేట్స్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ కార్యాలయం తన



అధికారిక ఎక్స్ ఖాతా నుంచి తొలగించింది. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే), అక్సాయి చిన్‌లను భారత్‌లో అంతర్భాగంగా 2

# బోధన్‌లో దొంగ ఓట్లేసేందుకు యత్నం

## ఇద్దరిని గుర్తించి పట్టుకున్న పోలీసులు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో అక్కడక్కడా కొందరు దొంగ ఓట్లు వేసేందుకు వచ్చి పట్టుబడ్డారు. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణం రాకసిపేట గోశాలలో దొంగ ఓట్లు వేసేందుకు ఇద్దరు వ్యక్తులు ప్రయత్నించారు. బూత్ నెంబర్ 24, 78 లలో ఇతరుల పేరుతో ఓటు వేసేందుకు ఇద్దరు యువకులు వచ్చారు. తప్పుడు గుర్తింపు పత్రాలతో పోలింగ్ కేంద్రంలోకి రావడంతో -మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్
GENERAL NEWS

## కొడంగల్ లో ఓటేసిన సీఎం..

-మొదటి పేజీ **తరువాయి** : కాసేపట్లో ఆయన శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కి చేరుకుని ఢిల్లీకి వెళతారని సమాచారం. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మధిర మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. కరీంనగర్ జ్యోతి నగర్‌లోని ఎస్సార్ హై స్కూల్ కేంద్రంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. మంచిర్యాలలోని హైటెక్‌సిటీలో 227వ నంబర్ పోలింగ్ బూత్‌లో మంత్రి వివేక్ వెంకటస్వామి ఓటు వేశారు. కామారెడ్డి పట్టణంలోని 151 పోలింగ్ బూత్ లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆలీ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాష్ట్రంలోని ఏడు కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు జరుగుతున్న ఈ పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగియనుంది.

## విడుదలైన టీఎస్ టెట్ ఫలితాలు..

-మొదటి పేజీ **తరువాయి** : తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టా ఎజు) జనవరి 2026 ఫలితాలు విడుదలయ్యాయి. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ ఇ. నవీన్ నికోలస్ మంగళవారం ఈ ఫలితాలను ప్రకటించారు. మొత్తం మీద 51.37 శాతం మంది అభ్యర్థులు అర్హత సాధించగా, ఈసారి ప్రభుత్వ ఉపాధ్యాయుల ఫలితాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఉద్యోగంలో కొనసాగాలంటే టెట్ తప్పనిసరిగా పాస్ కావాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో వేలమంది ప్రభుత్వ టీచర్లు అర్హత సాధించలేకపోవడం చర్చనీయాంశంగా మారింది. తాజా ఫలితాల ప్రకారం పరీక్షకు హాజరైన ప్రభుత్వ ఉపాధ్యాయుల్లో 57.76 శాతం మంది (37,893 మంది) అర్హత సాధించారు. ఇతర అభ్యర్థుల ఉత్తీర్ణత శాతం (48.14 శాతం)తో పోలిస్తే ప్రభుత్వ టీచర్ల పనితీరు మెరుగ్గా ఉన్నప్పటికీ, గణనీయ సంఖ్యలో టీచర్లు విఫలమయ్యారు. మొత్తం మీద పరీక్ష రాసిన 1,95,181 మందిలో 1,00,270 మంది ఉత్తీర్ణులయ్యారు. టెట్ ప్రవేశపెట్టక ముందు నియమితులైన ప్రభుత్వ ఉపాధ్యాయులు రెండేళ్లలోపు టెట్‌లో అర్హత సాధించాలని గత ఏడాది సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ గడువులోగా ఉత్తీర్ణత సాధించలేకపోతే ఉద్యోగం కోల్పోవాల్సి వస్తుందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో తాజా ఫలితాలు సర్వీసులో ఉన్న టీచర్లకు కీలకంగా మారాయి. టెట్‌లో అర్హత సాధించలేకపోయిన ఉపాధ్యాయులు తమ ఉద్యోగాలను నిలుపుకోవడానికి ఇంకా అవకాశం ఉంది. సుప్రీంకోర్టు నిర్దేశించిన రెండేళ్ల గడువులోపు జరిగే తదుపరి టెట్ పరీక్షల్లో వారు తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. టెట్ క్వాలిఫైయింగ్ సర్టిఫికెట్‌కు జీవితకాల వ్యాలిడిటీ ఉండటంతో పాటు, ఉపాధ్యాయ నియామక పరీక్ష (డీఎస్సీ)లో 20 శాతం వెయిటేజీ లభిస్తుంది.

## ప్రపంచ దేశాలకు పోటీగా భారత్ స్వదేశీ ఏఐ

-మొదటి పేజీ **తరువాయి** : కృత్రిమ మేధస్సు (ఏఐ) ఇప్పుడు కేవలం టెక్నాలజీ మాత్రమే కాదు... ఇది దేశాల మధ్య శక్తి పోరాటంగా మారింది. ఎవరు అత్యాధునిక ఏఐ వ్యవస్థలను తయారు చేస్తారు? ఎవరి నియంత్రణలో భవిష్యత్ డిజిటల్ ప్రపంచం ఉంటుంది? అన్న ప్రశ్నల చుట్టూ ప్రపంచ శక్తులు పోటీ పడుతున్నాయి. అమెరికా, చైనా, యూరప్, భారత్... ఈ నాలుగు శక్తులు నాలుగు విధానాలతో ముందుకు సాగుతున్నాయి. తాజాగా 'సర్వం ఏఐ' మోడల్ తో భారత్ కూడా ఈ పోటీలో తనదైన పంథాను ఎంచుకుంది. భారత్ ఇప్పుడే పూర్తి స్థాయి ఏఐ శక్తిగా ఎదగకపోయినా, వేగంగా ముందుకు సాగుతోంది. స్టాన్‌ఫర్డ్ గ్లోబల్ ఏఐ వైబ్రెన్సీ ర్యాంకింగ్స్ ప్రకారం అమెరికా, చైనా తర్వాత భారత్ మూడో స్థానంలో ఉంది. ఏఐని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం, భారతీయ భాషలకు ప్రాధాన్యతనివ్వడం, సామాజిక సమస్యలకు పరిష్కారాలు, 22 షెడ్యూల్ భాషలకు మద్దతు, విదేశీ ఏఐపై ఆధారపడడాన్ని తగ్గించడం, దేశీయ ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం, 'బుల్ బుల్ వీ3' వంటి భాషా మోడళ్లను అభివృద్ధి పరచడం వంటి లక్ష్యలతో భారత్ ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలోనే 'సర్వం ఏఐ' ప్రారంభమయింది. భారతీయ అవసరాలకు పూర్తిగా సరిపోయే ఏఐగా ఇది రూపొందుతోంది.

## భారత మ్యాప్‌పై యూ-టర్న్...

-మొదటి పేజీ **తరువాయి** : భారత్‌కు సంబంధించిన ఓ వివాదాస్పద సోషల్ మీడియా పోస్ట్‌ను యునైటెడ్ స్టేట్స్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ కార్యాలయం తన అధికారిక ఎక్స్ ఖాతా నుంచి తొలగించింది. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే), అక్సాయి చిన్‌లను భారత్‌లో అంతర్భాగంగా చూపుతూ ప్రచురించిన మ్యాప్‌తో కూడిన ఈ పోస్ట్ తీవ్ర చర్చనీయాంశం కావడంతో అమెరికా ఈ నిర్ణయం తీసుకుంది. గత వారం, భారత్-అమెరికా మధ్య కుదిరిన ఓ తాత్కాలిక వాణిజ్య ఒప్పందం గురించి ప్రకటిస్తూ యూఎస్టీఆర్ ఈ పోస్ట్ చేసింది. అయితే, ఈ ప్రకటనకు జత చేసిన మ్యాప్‌లో పూర్తి జమ్మూకశ్మీర్‌ను (పీవోకే, అక్సాయి చిన్‌లతో సహా) భారత్‌లో చూపించడం అందరి దృష్టినీ ఆకర్షించింది. సాధారణంగా వివాదాస్పద ప్రాంతాలను ప్రత్యేకంగా గుర్తించే అమెరికా ప్రభుత్వ వైఖరికి ఇది భిన్నంగా ఉండటంతో, దీనిపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఇది పొరపాటున జరిగిందా? లేక కశ్మీర్‌పై అమెరికా విధానంలో మార్పు వచ్చిందా? అనే దానిపై తీవ్రమైన ఊహాగానాలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో, ఎటువంటి అధికారిక ప్రకటన చేయకుండా యూఎస్టీఆర్ సైలెంట్‌గా ఆ పోస్ట్‌ను తమ ఖాతా నుంచి తొలగించింది. పీవోకే, అక్సాయి చిన్ సహా పూర్తి జమ్మూకశ్మీర్, లడఖ్ తమ అంతర్భాగమని భారత్ ఎప్పటినుంచో స్పష్టం చేస్తున్న విషయం తెలిసిందే. కాగా, ఈ పోస్ట్ తొలగింపుపై యూఎస్టీఆర్ కార్యాలయం ఇప్పటివరకు ఎలాంటి వివరణ ఇవ్వలేదు.

## బోధన్‌లో దొంగ ఓట్లేసేందుకు యత్నం

-మొదటి పేజీ **తరువాయి** : రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో అక్కడక్కడా కొందరు దొంగ ఓట్లు వేసేందుకు వచ్చి పట్టుబడ్డారు. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణం రాకసిపేట గోశాలలో దొంగ ఓట్లు వేసేందుకు ఇద్దరు వ్యక్తులు ప్రయత్నించారు. బూత్ నెంబర్ 24, 78 లలో ఇతరుల పేరుతో ఓటు వేసేందుకు ఇద్దరు యువకులు వచ్చారు. తప్పుడు గుర్తింపు పత్రాలతో పోలింగ్ కేంద్రంలోకి రావడంతో అధికారులు గుర్తించి పోలీసులకు అప్పగించారు. దీనితో బోధన్ పట్టణం 21వ వార్డు పరిధిలోని అరీసా సాగర్ నగర్ లో ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. ఒకే చోట బీఆర్ఎస్, ఓఎఓ రెండు పార్టీల కార్యకర్తలు గుమ్మిగూడారు. ఒక్కసారిగా పరస్పర నినాదాలు చేపట్టారు. దాంతో ఆ ప్రాంతమంతా టెన్షన్ వాతావరణం నెలకొంది. రెండు పార్టీ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. ఒకే చోట బిఆర్ఎస్, ఎంఐఎం కార్యకర్తలు గుమిగూడి పరస్పర నినాదాలు చేశారు. దీనితో ఆందోళనకారులను పోలీసులు చెదరగొట్టారు.

# హైదరాబాద్‌లో వెయ్యి కోట్ల విలువైన భూములను కాపాడిన హైడ్రా

-మొదటి పేజీ **తరువాయి** : జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రి ఔట్ గేట్‌కు ఎదురుగా ఉన్న దాదాపు 2 ఎకరాల పార్కు స్థలాన్ని ఓ వ్యక్తి ఆక్రమించుకునే ప్రయత్నం చేశాడు. అక్కడ ఓ ఇంటిని అద్దెకు తీసుకుని లేడీస్ హాస్టల్ నడుపుతున్న సదరు వ్యక్తి, పార్కుకు చెందిన 150 గజాల స్థలంపై కన్నేశాడు. సుమారు 50 గజాల మేర పార్కులోకి చొచ్చుకెళ్లి పాత భవనానికి ఆనుకుని మూడు అంతస్తుల అక్రమ నిర్మాణం చేపట్టాడు. మరో 100 గజాల స్థలాన్ని తన సొంత పార్కుగా మార్చుకుని ఫార్మ్ హౌస్ తరహాలో వాడుకుంటున్నాడు. దీనిపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి హైడ్రా బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపాయి. కబ్జా నిజమేనని నిర్ధారించుకుని బుధవారం మూడు అంతస్తుల అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. సుమారు రూ.3 కోట్ల విలువైన ఆ పార్కు స్థలానికి ఫెన్సింగ్ వేసి రక్షణ కల్పించారు. కబ్జాకు పాల్పడిన వ్యక్తిపై పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఖానామెట్‌లో రూ.1000 కోట్ల భూమికి రక్షణ మరో ఘటనలో, హైటెక్స్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ సమీపంలోని ఖానామెట్‌లో ఉన్న 5 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. గతంలో ఈ భూమిని ప్రభుత్వం ఆల్ ఇండియా వెలమ సంఘానికి కేటాయించింది. అయితే, కుల సంఘాలకు భూముల కేటాయింపుపై కొందరు కోర్టును ఆశ్రయించడంతో హైకోర్టు స్టే విధించింది. ఇదే అదనుగా కొందరు స్థానికులు వెనుక వైపు నుంచి మట్టి పోస్తూ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. దీనిపై సంఘం ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కోర్టు తీర్పు వెలువడే వరకు భూమిని కాపాడాలని కోరారు. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు, సుమారు రూ.1000 కోట్ల విలువైన ఈ 5 ఎకరాల భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసి, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ విధంగా ప్రజావాణి ద్వారా అందిన సమాచారంతో హైడ్రా అధికారులు సకాలంలో స్పందించి వేల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్తులను కాపాడారు.

# సొమ్ములు మావి.. గొప్పలు మీవా?: కేంద్రంపై మంత్రి తుమ్మల ఫైర్

-మొదటి పేజీ **తరువాయి** : పన్ను రూపంలో చెల్లించే ప్రతి రూపాయికి దక్షిణాది రాష్ట్రాలకు సగటున 30 పైసలు ఇస్తుంటే, ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలకు రూ.4 వరకు ఇస్తున్నారని, ఇది ఉత్తర, దక్షిణ రాష్ట్రాల మధ్య విభేదాలు సృష్టించడమేనని అన్నారు. "ఇది కేవలం లెక్కల సమస్య కాదు. బలమైన రాష్ట్రాలను ఆర్థికంగా బలహీనపరిచి, తమపై ఆధారపడేలా చేయాలనే రాజకీయ ఉద్దేశం ఇందులో కనిపిస్తోంది" అని తుమ్మల ఆరోపించారు. దక్షిణాదిలో బీజేపీ అధికారంలో లేని రాష్ట్రాలను లక్ష్యంగా చేసుకుని నిధులలో కోత పెడుతున్నారని విమర్శించారు. జీఎస్టీ సవరణల వల్ల రాష్ట్రం ఏటా రూ.8 వేల కోట్లు నష్టపోతోందని, 16వ ఆర్థిక సంఘం సిఫార్సులతో మరో రూ.5 వేల కోట్ల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు జరుగుతున్న ఈ అన్యాయంపై రాష్ట్ర బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు ఏనాడూ ప్రశ్నించలేదని, పైగా తామే అన్నీ తెచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. కేంద్రం నుంచి నిధులు రాకపోవడం వల్ల రైతు భరోసా, రుణమాఫీ వంటి సంక్షేమ పథకాల అమలుకు ఆటంకాలు ఎదురవుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా కేంద్రం ఫెడరల్ వ్యవస్థను గౌరవించి, తెలంగాణకు న్యాయమైన వాటా కేటాయించాలని, లేకపోతే 'వికసిత్ భారత్' నినాదంగానే మిగిలిపోతుందని తుమ్మల స్పష్టం చేశారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం కేంద్రంతో పోరాడటానికి బీజేపీ నేతలు కూడా కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# మూడు కార్పోరేషన్లుగా హైదరాబాద్

-మొదటి పేజీ **తరువాయి** : నీటి సరఫరా, మురుగు వ్యవస్థలతో పాటు సంబంధిత మౌలిక వసతుల అభివృద్ధిని కూడా జలమండలి చేపట్టనుంది. నీటి సరఫరా, మురుగు వ్యవస్థలతో పాటు సంబంధిత మౌలిక వసతుల అభివృద్ధి కూడా చేపట్టనుంది. మల్కాజ్‌గిరి జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎస్.పంకజ, హైదరాబాద్ ఈడీగా సామ్రాట్ అశోక్, సైబరాబాద్ ఈడీగా ఎం.సంతోష్, లోక్‌భవన్ జాయింట్ సెక్రటరీగా కె.శశి కిరణాచారిలను రాష్ట్ర సర్కార్ నియమించింది. అలాగే.. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ జోన్‌లతో కలిపి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేసింది. ఎల్‌బీ నగర్, ఉప్పల్, మల్కాజిగిరి జోన్ ప్రాంతాలతో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయగా.. సికింద్రాబాద్, ఖైరతాబాద్, గోల్కొండ, చార్మినార్, రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్‌లతో జీహెచ్‌ఎంసీని విభజించింది. ప్రస్తుతం 1450 చదరపు కిలోమీటర్ల మేర మంచినీటి సరఫరాతో పాటు 650 చ.కి.మీ.ల మేర సివరేజ్ నిర్వహణ చేస్తున్న జలమండలి.. ఇక నుంచి 2,053 చ.కి.మీ. మేర మంచినీటి సరఫరాతో పాటూ సివరేజ్ నిర్వహణ చూడనుంది. కొత్తగా అవసరమైన ప్రాంతాల్లో సీవరేజ్ ట్రీట్మెంట్ ఎ÷-లాంట్లు నిర్మించేందుకు జలమండలి చర్యలు తీసుకోనుంది. జీహెచ్‌ఎంసీని మొత్తం 6 జోన్లు, 30 సర్కిళ్లు, 150 వార్డులుగా ప్రభుత్వం విభజించింది. శంషాబాద్, రాజేంద్రనగర్, చార్మినార్, గోల్కొండ, ఖైరతాబాద్, సికింద్రాబాద్‌లను జోన్లుగా నిర్ణయించింది. ఆయా జోన్ల పరిధిలో సర్కిళ్ల వివరాలు ఇలా ఉన్నాయి. శంషాబాద్ జోన్: ఆదిభట్ల, బడంగ్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్. చార్మినార్ జోన్: సంతోష్ నగర్, యాకత్‌పురా, మలక్‌పేట, చార్మినార్, మూసారాంబాగ్. ఖైరతాబాద్ జోన్: ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, బోరబండ, యూసుఫ్‌గూడ, అమీర్‌పేట. రాజేంద్రనగర్ జోన్: రాజేంద్రనగర్, అత్తాపూర్, బహదూర్‌పుర, ఫలక్‌నుమా, చాంద్రాయణగుట్ట, జంగమ్మెట్, గోల్కొండ జోన్: గోషామహల్, కార్వాన్, గోల్కొండ, మెహిదీపట్నం, మాసాబ్ ట్యాంక్. సికింద్రాబాద్ జోన్: కవాడిగూడ, ముషీరాబాద్, అంబర్‌పేట్, తార్నాక, మెట్టుగూడ

# ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్

-మొదటి పేజీ **తరువాయి** : రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడా చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ నెల 13న ఓట్లు లెక్కింపు ఉంటుందని, 16న కార్పొరేషన్ల మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపాలిటీల ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక ఉంటుందని అధికారులు తెలిపారు. తుది ఓటింగ్ శాతం రాత్రికి వెల్లడి కానుంది. ఎన్నికల బరిలో ఉన్నవారి అదృష్టం ఈనెల 13న తేలబోతుంది. ఈ నెల 13న ఉదయం 8 గంటలకు 136 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. 16న కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక ఉంటుంది.:ఉదయం 7 గంటలకే ప్రారంభమైన ఓటింగ్ పక్రియ, సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. అక్కడక్కడా స్వల్ప ఉద్రిక్తతలు మినహా రాష్ట్రవ్యాప్తంగా ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే సాయంత్రం 5 గంటల సమయానికి క్యూలైన్లలో వేచి ఉన్న ఓటర్లందరికీ అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. రద్దీ ఎక్కువగా ఉన్న చోట టోకెన్లు జారీ చేసి ఓటింగ్ నిర్వహిస్తున్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులను సీల్ చేస్తారు. పోలీసుల భారీ భద్రత నడుమ వీటిని నిర్దేశించిన స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. మధ్యాహ్నం 3 గంటల సమయానికే దాదాపు 62శాతం పైగా పోలింగ్ నమోదైంది. మున్సిపాలిటీల్లో ఓటింగ్ శాతం కార్పొరేషన్ల కంటే మెరుగ్గా ఉన్నట్లు ప్రాథమిక గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఎన్నికలను ప్రధాన పార్టీలన్నీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.

# 'డిజిటల్ అరెస్ట్' పేరుతో రూ.1.07 కోట్ల మోసం..

-మొదటి పేజీ **తరువాయి** : డిజిటల్ అరెస్ట్ పేరుతో నగరానికి చెందిన ఒక వ్యక్తిని భయపెట్టి రూ.1.07 కోట్లు కాజేసిన సైబర్ మోసంలో కీలకపాత్ర పోషించిన ముగ్గురు సభ్యులను అరెస్ట్ చేసినట్లు హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ డీసీపీ వి. అరవింద్ బాబు తెలిపారు. నిందితులు ఢిల్లీకి చెందినవారని, వీరు మోసగాళ్లకు బ్యాంకు ఖాతాలను సరఫరా చేస్తూ ఈ నేరానికి సహకరించారని ఆయన వెల్లడించారు. ఇటీవల నగరానికి చెందిన బాధితుడికి ఫోన్ చేసిన సైబర్ నేరగాళ్లు తాము ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారులమని పరిచయం చేసుకున్నారు. అతని ఆధార్ కార్డు, ఫోన్ నంబర్‌పై మనీ లాండరింగ్ కేసు నమోదైందని, వెంటనే అరెస్ట్ చేస్తామని బెదిరించారు. విచారణ పేరుతో "డిజిటల్ అరెస్ట్" చేసి, పలు దఫాలుగా రూ.1.07 కోట్లను వేర్వేరు బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేయించుకున్నారు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు, డబ్బు బదిలీ అయిన ఖాతాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. మొదట దీపక్, ప్రశాంత్ కుమార్ అనే ఇద్దరు ఖాతాదారులను అరెస్ట్ చేశారు. వారిచ్చిన సమాచారంతో, ఈ మోసానికి బ్యాంకు ఖాతాలను సరఫరా చేస్తున్న ప్రధాన సూత్రధారులు గుర్దీప్ సింగ్, హర్‌ప్రీత్ సింగ్, కుమార్ మోహిత్‌లను ఢిల్లీలో అరెస్ట్ చేశారు. ఈ ముఠా ఢిల్లీ, జైపూర్ వంటి నగరాల్లోని హోటళ్లలో ఉంటూ, డబ్బు అవసరం ఉన్నవారికి కమీషన్ ఆశ చూపి వారి బ్యాంకు ఖాతాలను సేకరించి మోసాలకు వాడుతున్నట్లు తేలింది. వీరికి గుజరాత్, కేరళ, మహారాష్ట్ర వంటి ఇతర రాష్ట్రాల్లో జరిగిన సైబర్ నేరాలతోనూ సంబంధాలున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ సందర్భంగా డీసీపీ అరవింద్ బాబు మాట్లాడుతూ, "అపరిచితులకు కమీషన్ ఆశతో బ్యాంకు ఖాతాలు ఇస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. వ్యక్తిగత వివరాలు, ఓటీపీ, ఆధార్ వంటివి ఎవరితోనూ పంచుకోవద్దు" అని ప్రజలను హెచ్చరించారు.

# కాంగ్రెస్ ప్రభంజనం ఖాయం...

-మొదటి పేజీ తరువాయి :
బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఒరాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో పోలింగ్ సరళిని గమనిస్తే అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యంలో నిలవబోతోందని మహేశ్ గౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న ప్రజా పాలనకు, సంక్షేమ పథకాలకు పట్టణ ఓటర్లు మద్దతు పలికారని ఆయన వివరించారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో పూర్తి సంతృప్తి ఉందని, ఈ ఫలితాలతో అది నిరూపితమవుతుందని తెలిపారు. ఆరు గ్యారంటీల అమలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు ప్రజల ఆదరణ



చూరగొన్నాయని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం సానుకూల ఫలితాలను ఇస్తుందని చెప్పారు. ఎన్నికల్లో గెలుపు కోసం శ్రమించిన ప్రతి కార్యకర్తకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మొదలైన మున్సిపల్ ఎన్నికలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి

తెలంగాణ పత్రిక నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 11

ఖానాపూర్ పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పటిష్ట పోలీసు బందోబస్తును పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఖానాపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన 6వ వార్డు , జూనియర్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ స్వయంగా సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన పటిష్ట పోలీసు బందోబస్తును పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్న పోలింగ్ అధికారులతో, సిబ్బందితో మాట్లాడి అక్కడున్న పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ మాట్లాడుతూ ఎన్నికల వేళ భద్రతా వ్యవస్థను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించి, నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని చెప్పారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా స్వేచ్ఛగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.ఎన్నికల నిర్వహణలో పాల్గొంటున్న పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని



ఆదేశించారు. శాంతియుత, పారదర్శక ఎన్నికల నిర్వహణకు నిర్మల్ పోలీసులు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నారని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ స్పష్టం చేశారు. ఈ పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు , అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి (అడ్మిన్), ఇన్స్పెక్టర్ అజయ్, ఎస్ఐ రాహుల్ ఉన్నారు.

# మూడు కార్పొరేషన్లలో గిరిజనులకు న్యాయమైన వాటా కల్పించాలి

- ప్రభుత్వానికి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం గట్టి హెచ్చరిక
- 10% రిజర్వేషన్ డిమాండ్
- ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తెలంగాణ రాష్ట్రం అధ్యక్షులు మోహన్ సింగ్

హైదరాబాద్: ఫిబ్రవరి 11(తెలంగాణ పత్రిక)

కొత్తగా ఏర్పాటు చేయబడుతున్న మూడు మున్సిపల్ కార్పొరేషన్లలో గిరిజనులకు ప్రతి కార్పొరేషన్‌లో కనీసం 10 శాతం రిజర్వేషన్‌ను తక్షణమే అమలు చేయాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేసింది. గిరిజనుల రాజకీయ హక్కులను నిర్లక్ష్యం చేయడం ఇకపై సహించబోమని సంఘం హెచ్చరించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను మూడు కార్పొరేషన్లుగా విభజిస్తూ, వాటికి విడిగా కమిషనర్లను నియమిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడం స్వాగతార్హమని పేర్కొంటూనే, గిరిజనులకు 10 పది శాతం ప్రాతినిధ్యం కల్పించకపోతే ఈ చర్య అసంపూర్ణంగా మిగిలిపోతుందని సంఘం తెలిపింది. గతంలో సుమారు 300 కార్పొరేటర్ స్థానాల్లో గిరిజనులకు కేవలం ఐదు స్థానాలు మాత్రమే కేటాయించడం తీవ్ర అన్యాయం అని పేర్కొంది. గిరిజన జనాభాకు అనుగుణంగా ప్రాతినిధ్యం ఇవ్వకపోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించింది. కావున, మూడు కార్పొరేషన్లలో విడివిడిగా 10 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, లేనిపక్షంలో గిరిజన సమాజం తరఫున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాల్సి



వస్తుందని సంఘం ప్రభుత్వాన్ని హెచ్చరించింది.
మోహన్ సింగ్ అధ్యక్షులు, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తెలంగాణ రాష్ట్రం.

# పోలింగ్ కేంద్రాల వద్దా బందోబస్తును పర్యవేక్షించిన జిల్లా ఎస్పి డి.వి. శ్రీనివాస రావు

- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి ఉంచాలని సూచన
- 14,15,30 వ వార్డులలో పోలింగ్ పోలీసు బందోబస్తు

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 11 ఫిబ్రవరి

జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మెదక్ పట్టణంలో ఏర్పాటు చేసిన 30వ వార్డు, 14వ 15వ పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు స్వయంగా సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన పటిష్ట పోలీసు బందోబస్తును పర్యవేక్షించారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్న పోలింగ్ అధికారులతో, సిబ్బందితో మాట్లాడి అక్కడున్న పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు మాట్లాడు తూ ఎన్నికల వేళ భద్రతా వ్యవస్థను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించి, నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని చెప్పారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా స్వేచ్ఛగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగిం



చుకోవాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొంటున్న పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. శాంతియుత, పారదర్శక ఎన్నికల నిర్వహణకు మెదక్ పోలీసులు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నారని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు స్పష్టం చేశారు. ఈ పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తో పాటు , డిఎస్పి ప్రసన్నకుమార్ ఇన్స్పెక్టర్ మహేష్, ఎస్ఐ లు ఉన్నారు.

# కార్మికులకు మరణ శాసనంగా తెచ్చిన 4 లేబర్ కోడ్‌ల రద్దుకై పోరాడుదాం!

- కార్మిక సంఘాల పిలుపు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో హమాలి కార్మికుల ఆధ్వర్యంలో 2026 ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె పోస్టర్ విడుదల చేయడం జరిగింది.తెలంగాణ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు పిలుపునిస్తూ, గురువారం రోజున దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. బోయిన పల్లి మండలంలో అనేక రంగాల్లో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలు, హమాలి కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, గ్రామ పంచాయతీ కార్మికులు, బీడీ మహిళా కార్మికులు, ఆశ వర్కర్లు, విద్యుత్ సంస్థ హెల్పర్లు, అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికులు, యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది.కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమ్మె జరుగుతోంది. లేబర్ కోడ్‌లు బిల్లు రద్దు చేయాలని, పోరాడి సాధించుకున్న 8 గంటల పని సమయాన్ని ఎత్తివేసి, 12 గంటలు కార్మికులు పనిచేయాలనే బిల్లును వ్యతిరేకించాలని, కార్మికుల హక్కులను కాపాడుకోవాలని ఈ సమ్మె లక్ష్యం. బోయినపల్లి మండల కేంద్రంలో తలపెట్టిన నిరసన కార్యక్రమం (సమ్మె)లో పెద్ద ఎత్తున కార్మికులు, సామాన్య ప్రజానీకం, యువత పాల్గొని కేంద్ర బిజెపి



ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా నిరసన తెలియజేయాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు సహాయ కార్యదర్శి గురజాల శ్రీధర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రామంచ అశోక్, హమాలి సంఘం అధ్యక్షులు సింగిరెడ్డి శంకర్, అనుమల రవి, ఆవుల మల్లయ్య, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు. కార్మికులందరూ ఐక్యంగా ఉండి, తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సమ్మె విజయవంతం కావాలని కోరారు.

# మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను కచ్చితంగా అమలు చేయాలి

- అవుసులపల్లి, ఔరాంగాబాద్
- పోలింగ్ కేంద్రాలలో బందోబస్తు , ఎన్నికల ప్రక్రియ పరిశిలన
- జిల్లా అదనపు ఎస్పీ ఎస్.మహేందర్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 11 ఫిబ్రవరి

మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో మెదక్ టౌన్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అవుసులపల్లి, ఔరాంగాబాద్ గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో బందోబస్తు ఏర్పాట్లను, ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న తీరును మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు, ప్రవేశనిష్క్రమణ ఏర్పాట్లు, క్యూ లైన్ నిర్వహణ, పోలింగ్ సిబ్బంది విధుల నిర్వహణను సమీక్షించారు. ఓటర్లు ఎలాంటి భయం లేకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్ట భద్రత కల్పించాలని సంబంధిత పోలీస్ అధికారులకు ఆదేశించారు.అలాగే



ఎన్నికల నిబంధనలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను కచ్చితంగా అమలు చేయాలని, విధుల్లో ఉన్న సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది బాధ్యతాయుతంగా, పరస్పర సమన్వయంతో పనిచేసి ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా చూడాలని అదనపు ఎస్పీ తెలిపారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు





మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 11 ఫిబ్రవరి

మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ గాంధీనగర్ వార్డ్ నెంబర్ -18 పోలింగ్ స్టేషన్ నెంబర్ 35 వద్ద కలెక్టర్ దంపతులు సామాన్య ఓటరుల్లా వరుసలో నిలబడి ఓటు వేశారు.మున్సిపాలిటీ వార్డ్ నెంబర్ -05 పోలింగ్ స్టేషన్ నెంబర్ 09 వద్ద అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్ లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యం లో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రానికి చేరుకుని నిర్భయంగా ఓటు వేయాలని, స్థానిక స్వపరిపాలనలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం నియమాలను ఉల్లంఘించొద్దు

- కలెక్టరేట్లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి పరిశిలన
- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్




మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 11 ఫిబ్రవరి

బుధవారం మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన కౌంటింగ్ హాల్ , స్ట్రాంగ్ రూమ్‌లను ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్ డైట్ కళాశాల ప్రిన్సిపాల్ రాధా కిషన్ తాహసిల్దార్ తో కలిసి పరిశీలించారు. ప్రశాంతంగా ఎన్నికలు జరగాలని, ఎన్నికల సంఘం నియ మాలను ఉల్లంఘించవద్దని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. మెదక్ జిల్లా మున్సిపల్ ఎన్నికల సరళిని కలెక్టరేట్లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్‌లు పర్యవేక్షిస్తున్నారు. శాంతి భద్రతకు విఘాతం కలగకుండా ప్రతిష్టమైన చర్యలు తీసుకున్నట్లు వివరించారు.ఎన్నికల అధికారులు ఎప్పటికప్పుడు ఎన్నికల సమాచారాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు తెలియజేస్తున్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటే ఆయుధం కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించిన బీఎస్పీ అభ్యర్థి కురిమెల్ల శంకరయ్య

కొత్తగూడెం: ఫిబ్రవరి 11( తెలంగాణ పత్రిక)



కొత్తగూడెం కార్పొరేషన్ 25వ డివిజన్ బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి కురిమెల్ల శంకరయ్య గారు ఈరోజు తన కుటుంబ సభ్యులతో కలిసి పోలింగ్ కేంద్రానికి వెళ్లి డా.బి.ఆర్. అంబేద్కర్ కల్పించిన అమూల్యమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఓటును అమ్ముకోకుండా నీతి నిజాయితీ లతో తమ ఓటును వినియోగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజాస్వామ్య వ్యవస్థను బలపరచేది ప్రతి ఒక్కరి ఓటే. ప్రతి ఓటు విలువైనదే. ప్రజలు తమ హక్కును చైతన్యంతో వినియోగించాలి" అని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు. ఓటు వేసిన అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి తమ వేళ్లపై ముద్ర చూపిస్తూ ప్రజలకు ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్రజలందరూ స్వచ్ఛమైన ఆలోచనతో, స్వతంత్రంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ పత్రిక


## మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 11:

జీడిమెట్ల గ్రామంలో నిర్వహించనున్న శ్రీ మల్లికార్జున స్వామి 55వ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ఆవిష్కరించారు. జీడిమెట్ల డివిజన్ పరిధిలోని పేట్ బషీరాబాద్‌లో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం జీడిమెట్ల కి చెందిన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల 15, 16 తేదీలలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 55వ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ బ్రహ్మోత్సవాలను భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాలప్ప, ఆంజనేయులు, వెంకటేష్, ఎల్లప్ప పాల్గొనగా, సీనియర్ నాయకులు కాలే నాగేష్, కాలే గణేష్, బాల మల్లేష్, కుంటి మల్లేష్ తదితరులు హాజరయ్యారు.

## గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుదాం




ముధోల్: 11 ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక)

గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్తులు , వార్డ్ సభ్యులు, అధికారులు సహకరించాలని చించాల సర్పంచ్ దొడ్డికింది సర్వేశ్ అన్నారు. బుధవారం మండలంలోని చించాల గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ గా తొలిసారి అధ్యక్షతనలో గ్రామసభను చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామసభలో తాగునీటి, శానిటేషన్, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణాల గురించి తీర్మానం చేశారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేందుకు ప్రతి ఒక్కరి సహకారం ఎంతైనా అవసరం ఉందన్నారు. రానున్న బడ్జెట్ ఆధారంగా గ్రామాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎంపీ ఓగా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్‌ను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాయినాథ్ గౌడ్, వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు

## బోధన్ పట్టణంలో దొంగ ఓట్లు వేయడానికి వచ్చిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసిన బోధన్ పోలీసులు

తెలంగాణ పత్రిక బోధన్ మండలం. ఫిబ్రవరి 11..

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా తగస్పేట్ లో బూత్ నంబర్ 24. మరియు గోశాల ఏరియాలోని బూత్ నంబర్ 78 లో. ఈ ఘటన చోటు చేసుకుంది పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల జాబితా పత్రాలను పరిశీలిస్తున్న సమయంలో ఇతరుల పేర్లతో తప్పుడు గుర్తింపు అవసరాలతో ఓటు వేయడానికి ప్రయత్నించినట్లు ఎన్నికల అధికారి గుర్తించారు స్లిప్పులను గుర్తించి అనుమానస్పదంగా వచ్చిన వ్యక్తులను చూసి వీరు ఓట్లు ఓట్లు కాదు మీరు దొంగ ఓట్లు వేయడానికి వచ్చారని పోలీస్ వారికి ఫిర్యాదు చేశారు వెంటనే స్పందించిన పోలీస్ శాఖ వారు వీరిద్దరిపై కఠినమైన చర్య తీసుకుంటామని బోధన్ టౌన్ ఎస్హెచ్ఓ వెంకటనారాయణ ఎన్నికల సిబ్బందికీ అనుమానం రావడంతో ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినందుకు. చట్టం ప్రకారం వారి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ హెచ్ ఓ వెంకటనారాయణ తెలిపారు

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎర్నేని కుసుమ బాబు.

కోదాడ : ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక)



కోదాడ మునిసిపల్ పరిధిలోని 28వ వార్డులో తాజా కౌన్సిలర్ ,కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ కార్య కర్తలు ఓటర్ల ను చైతన్య పరచి పోలింగ్ కేంద్రాలకు తరలించాలన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రజలు పట్టం కట్టాలని పిలుపు ఇచ్చారు.

# ప్రశాంతంగా మున్సిపల్ పోలింగ్

- మెదక్ మున్సిపాలిటీలో 100 శాతం ఓటింగ్ జరగాలి
- సాధారణ పరిశీలకులు రవి కిరణ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 11 ఫిబ్రవరి




మున్సిపల్ ఎన్నికల పోలింగ్ పక్రియ ప్రశాంతంగా జరుగుతున్నట్లు సాధారణ పరిశీలకులు రవి కిరణ్ స్పష్టం చేశారు.బుధవారం మెదక్ మున్సిపల్ పరిధిలో ఉన్న పలు వార్డులలో,పోలింగ్ కేంద్రలలో విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. పోలింగ్ సిబ్బందిని, పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్లను ఓటింగ్ ఏర్పాట్లు ఎలా ఉన్నాయంటూ తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు రవి కిరణ్ మాట్లాడుతూ మెదక్ మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. మెదక్ జిల్లా మున్సిపల్ ప్రజలు పెద్ద ఎత్తున ఓటింగ్ లో పాల్గొని మెదక్ మున్సిపాలిటీలో 100శాతం ఓటింగ్ జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి,డి ఎస్ పి ప్రసన్న కుమార్, మెదక్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు ,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల తనిఖీ చేసిన కలెక్టర్ అభిలాష అభినవ్






నిర్మల్ జిల్లా తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 11

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం జిల్లా కేంద్రంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. రవి హైస్కూల్, ప్రిన్స్ హైస్కూల్, టీఎన్జీఓ హాల్, ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. పోలింగ్ సరళిని స్వయంగా గమనించిన కలెక్టర్, ఓటర్లు ఎక్కువగా ఉన్న కేంద్రాల్లో ఓటింగ్ వేగంగా సాగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులకు ప్రాధాన్యత కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు.ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాల్సిన బాధ్యత అందరిదని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద ఓటర్లతో ఫోటోలు దిగారు. తొలిసారి ఓటు హక్కు వినియోగిస్తున్న యువతను, వయోవృద్ధ ఓటర్లను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, పోలీస్ సిబ్బంది, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## చౌదర్‌గూడలో సామాజిక బాధ్యత పై కాన్వా ద్వారా అవగాహన కార్యక్రమం

రాజేంద్రనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 11 తెలంగాణ పత్రిక.



రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం, చౌదర్‌గూడ గ్రామంలోని హనుమాన్ యువత అసోసియేషన్ వద్ద ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, కమ్యూనిటీ సైన్స్ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో "యువత మరియు సామాజిక బాధ్యత కాన్వా వినియోగం" అనే అంశంపై అవగాహన, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఉపసర్పంచ్ ప్రేమ్‌రాజ్ , వార్డు సభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో జరిగింది. యువతలో సామాజిక బాధ్యతాభావాన్ని పెంపొందించడం లో డిజిటల్ సాధనమైన కాన్వా ఎలా ఉపయోగపడుతుందో వివరించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు. సందర్భంగా ల్యాప్‌టాప్ ద్వారా కాన్వా ఉపయోగించి ప్రెజెంటేషన్లు, ఆహ్వాన పత్రికలు, రిజ్యూమ్‌లు, బ్యానర్లు, ఎక్సెల్ షీట్లు ఎలా రూపొందించా లో ప్రత్యక్ష ప్రదర్శన ఇచ్చారు. విద్యా, సామాజిక, వృత్తి సంబంధిత పనులలో కాన్వా ఉపయోగాన్ని వివరించారు. పాల్గొన్న యువత కాన్వా డిజైన్ ప్రక్రియను ఆసక్తిగా వీక్షించి, దాని ఉపయోగాలను తెలుసుకున్నారు. ఈ ఇంటరాక్టివ్ కార్యక్రమం యువతలో డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా,వాటిని సమాజ ప్రయోజనార్థం వినియోగించేందుకు ప్రోత్సహించింది. గ్రామ పెద్దలు ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు యువతను ఆధునిక నైపుణ్యాలతో సాధికారత కలిగించడంలో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. పాల్గొన్న వారందరూ కార్యక్రమంపై సానుకూల అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, కాన్వా వినియోగాన్ని భవిష్యత్తులో తమ అవసరాలకు ఉపయోగించుకుంటామని తెలిపారు.

## రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్రమే కారణం

- గంగుల కమలాకర్, బండి సంజయ్ పై సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు

కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి 11(తెలంగాణ పత్రిక)



రాష్ట్రంలో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులు పెడుతోందని, యూరియా ఇవ్వకుండా మోసం చేస్తోందని బండి సంజయ్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన యూరియా వాటాను సకాలంలో అందించకుండా బిజెపి సర్కార్ మోసం చేసిందని మండిపడ్డారు. కేంద్రం వాటా నిలిపేసి బదనాం మాత్రం రాష్ట్ర ప్రభుత్వంపై నెట్టేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కు రైతులు ఓట్లు వేయలేదా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. యూరియా పై కేంద్ర మంత్రి బండి సంజయ్ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని, రాష్ట్రానికి వచ్చే వాటా విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సుడా చైర్మన్ కోరారు.రైతాంగం దగ్గర రాష్ట్ర ప్రభుత్వాన్ని కావాలనే బదనాం చేసే ప్రయత్నం జరుగుతోందని మండిపడ్డారు.ఇదే సమయంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని,ఓటుకు పదివేల రూపాయలు ఇచ్చి కొంటున్నారని గంగుల కమలాకర్ చేసిన ఆరోపణ పైన కూడా సుడా చైర్మన్ స్పందించారు. ప్రజా స్వామ్యాన్ని అపవాస్యం చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వమే అని, విచ్చలవిడిగా టిఆర్ఎస్ హయాంలోనే డబ్బుల పంపిణీ జరిగిందని సుడా చైర్మన్ ఆరోపించారు. ఓటర్లను గంగుల కమలాకర్ అవమానిస్తున్నారని అన్నారు. ప్రజలు అన్నీ గమని స్తున్నారని బిఆర్ఎస్‌కు కాంగ్రెస్‌కు మధ్య పాలనను ప్రజలు తెలుసుకున్నారని సుడా చైర్మన్ అన్నారు.

## అశ్వరావుపేట మున్సిపల్ ఎన్నికలు

- పోలింగ్ కేంద్రాల వద్ద ఉత్సాహభరిత వాతావరణం



అశ్వరావుపేట ఆర్ సి , ఫిబ్రవరి11, తెలంగాణ పత్రిక.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా బుధవారం పోలింగ్ కేంద్రాల వద్ద ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఉదయం నుంచే ఓటర్లు పెద్ద ఎత్తున కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళలు, యువత, వృద్ధులు సైతం క్యూలలో నిలబడి ఓటు వేసేందుకు ఆసక్తి చూపారు. మున్సిపాలిటీ భవిష్యత్ అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రజల్లో చర్చ కొనసాగింది. పోలింగ్ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తమ తమ శిబిరాల వద్ద ఓటర్లకు సహాయం చేస్తూ కనిపించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రచారం నిషేధం ఉన్న నేపథ్యంలో, అధికారులు పరిస్థితిని పర్యవేక్షించారు. కొన్ని వార్డుల్లో ఓటర్లలో రాజకీయ చైతన్యం స్పష్టంగా కనిపించగా, తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తూ కేంద్రాలకు చేరుకున్నారు. అయితే, పోలింగ్ ప్రక్రియ మొత్తం ప్రశాంతంగా సాగిందని ఎన్నికల అధికారులు తెలిపారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య పోలింగ్ కొనసాగుతుండగా, తుది ఫలితాల పై ఆసక్తి నెలకొంది. మున్సిపాలిటీ పాలన ఎవరికి దక్కుతుందన్నదే ప్రధాన చర్చగా మారింది.

## బోధన్ పట్టణంలో దొంగ ఓట్లు వేయడానికి వచ్చిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసిన బోధన్ పోలీసులు

తెలంగాణ పత్రిక బోధన్ మండలం. ఫిబ్రవరి 11..

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా తగస్పేట్ లో బూత్ నంబర్ 24. మరియు గోశాల ఏరియాలోని బూత్ నంబర్ 78 లో. ఈ ఘటన చోటు చేసుకుంది పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల జాబితా పత్రాలను పరిశీలిస్తున్న సమయంలో ఇతరుల పేర్లతో తప్పుడు గుర్తింపు అవసరాలతో ఓటు వేయడానికి ప్రయత్నించినట్లు ఎన్నికల అధికారి గుర్తించారు స్లిప్పులను గుర్తించి అనుమానస్పదంగా వచ్చిన వ్యక్తులను చూసి వీరు ఓట్లు ఓట్లు కాదు మీరు దొంగ ఓట్లు వేయడానికి వచ్చారని పోలీస్ వారికి ఫిర్యాదు చేశారు వెంటనే స్పందించిన పోలీస్శాఖ వారు వీరిద్దరిపై కఠినమైన చర్య తీసుకుంటామని బోధన్ టౌన్ ఎస్హెచ్ఓ వెంకటనారాయణ ఎన్నికల సిబ్బందికీ అనుమానం రావడంతో ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినందుకు. చట్టం ప్రకారం వారిపై



కేసు నమోదు చేసినట్లు ఎస్ హెచ్ ఓ వెంకటనారాయణ తెలిపారు.

## ములుగు మున్సిపల్ ఎన్నికలు: వెబ్ కాస్టింగ్ ద్వారా నేరుగా పర్యవేక్షించిన కలెక్టర్ దివాకర టి.ఎస్

(ములుగు ఫిబ్రవరి11 తెలంగాణ పత్రిక)

ములుగు జిల్లా ములుగు కొత్త మున్సిపాలిటీ ఎన్నికల సరళిని జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ శ్రీ దివాకర టి.ఎస్. బుధవారం కలెక్టరేట్ కార్యాలయం లో వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. ములుగు మున్సిపాలిటీకి తొలిసారిగా ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలో పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వెబ్ కాస్టింగ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) శ్రీ సంపత్ రావు, ఈడీఎం దేవేందర్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# కనకాద్రి గుట్టల పై మహాశివరాత్రి వేడుకలకు సన్నాహాలు

- గోడపత్రికల ఆవిష్కరణ
- భక్తులు భారీగా పాల్గొనాలని పిలుపు

అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 11, తెలంగాణ పత్రిక.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామ శివారు అటవీ ప్రాంతంలోని కనకాద్రి గుట్టల పై కొలువై ఉన్న శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం లో ఈనెల 15వ తేదీన నిర్వహించనున్న మహాశివరాత్రి వేడుకల సందర్భంగా గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని సీనియర్ పురోహితులు విప్పర్ల వెంకట రామకృష్ణమూర్తి ప్రారంభించారు. మహాశివరాత్రి పర్వదినాన ప్రత్యేక పూజలు, అర్చనలు, రుద్రాభిషేకాలు, రాత్రి జాగరణతో పాటు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై మహాశివరాత్రి వేడుకలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తి వాతావరణం నెలకొంది. కనకాద్రి గుట్టలపై వెలసిన ఈ పురాతన దేవాలయానికి పరిసర గ్రామాల నుంచే కాకుండా సమీప మండలాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారని నిర్వాహకులు పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, ప్రసాదం, వాహనాల



పార్కింగ్ వంటి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విప్పర్ల వేణు శర్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సారేపల్లి శేఖర్, ఆలయ కమిటీ నిర్వాహకులు కిరణ్ రెడ్డి, హోటల్ నాగ, వార్డు సభ్యులు బుంగ శ్రీను తదితరులు పాల్గొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా కనకాద్రి గుట్టలు భక్తుల రద్దీతో కిటకిటలాడనున్నాయి. శివనామస్మరణల మధ్య జరగబోయే వేడుకలు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపనున్నాయి.

# చండూరు మున్సిపల్‌లో ప్రశాంతంగా పోలింగ్

- చండూర్ పోలింగ్ సెంటర్లను తనిఖీ చేసిన ఇన్చార్జి డిఎస్పి శ్రీనివాస్

చండూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 11

చండూరు ఎన్నికల విధులకు గైర్హాజరు. 17 మందికి షోకాజ్ నోటీసులు చండూరు మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా అన్ని పోలింగ్ కేంద్రాలకు ప్రిసైడింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, ఇతర పోలింగ్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించి పోలింగ్ కేంద్రాలను కేటాయించారు. అందులో భాగంగా చండూరు మున్సిపాలిటీకి కేటాయించిన 17 మంది అధికారులు ఎన్నికల విధులకు గైర్హాజరైనట్లు అధికారులు గుర్తించారు. ఆ ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు.చండూరు: పోలింగ్ సరళిని పరిశీలించిన ఏఆర్ డిఎస్పీ,చండూరులో పోలింగ్ ప్రక్రియను ఇన్చార్జ్ డీఎస్పీ శ్రీనివాస్ పరిశీలించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, వ్యవసాయ మార్కెట్, జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్, ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ ఉన్న హెల్ప్ డెస్క్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గవ్యాప్తంగా ఎన్నికలు అత్యంత ప్రశాంత వాతావరణం లో జరుగుతున్నాయని, ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదని తెలిపారు. ఆయన వెంట పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.



చండూరు మున్సిపాలిటీలోని 10 వార్డుల్లో పోలింగ్ ప్రశాంతంగా సాగుతోంది. మధ్యాహ్నం మూడు గంట సమయానికి 80% శాతం ఓటింగ్ నమోదైనట్లు ఆర్వో కోటేశ్వర్ రెడ్డి వెల్లడించారు. మొత్తం 11,370 ఓట్లకు గాను ఇప్పటివరకు మంది తమ ఓటు,హక్కును వినియోగించుకున్నారు. ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరడంతో కేంద్రాల వద్ద సందడి నెలకొంది. ఆర్డీవో శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ మల్లేశం, ఎమ్మార్వో రమాకాంత్, ఎంపీడీవో బి యాదగిరి,అధికారులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# సత్యనారాయణ స్వామి వ్రతాల షెడ్డుకు ఘన ప్రారంభం

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 11 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని బీరంగూడ డివిజన్‌లో ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన సత్య నారాయణ స్వామి వ్రతాల షెడ్డును బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఆలయ ఈవో శశిధర్, చైర్మన్ సుధాకర్ యాదవ్ ఆలయ ధర్మకర్తలు, అర్చక స్వాములతో కలిసి రిబ్బన్ కట్ చేసి షెడ్డును భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత కొంతకాలంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు (కథలు) నిర్వహించు కునేందుకు సరైన వసతి లేక భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఎండ, వానల నుంచి రక్షణ కల్పించే విధంగా ప్రత్యేకంగా ఈ షెడ్డును నిర్మించామని పేర్కొన్నారు. భక్తులకు ప్రశాంత వాతావరణంలో వ్రతాలు నిర్వహించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇక పై భక్తులు తమ మొక్కులు తీర్చుకునేందుకు, సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించు కునేందుకు ఈ ప్రత్యేక వ్రతాల మండపాన్ని వినియోగించు కోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ధర్మకర్త మండలి సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులకు మరిన్ని మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు ఆలయ కమిటీ నిరంతరం కృషి చేస్తుందని ఈ



సందర్భంగా హామీ ఇచ్చారు.

## వెబ్ క్యాస్టింగ్ ద్వారా పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్




జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 11

బుధవారం జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో (జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల, మెట్ పెల్లి, రాయికల్) జరుగుతున్న రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలను కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ క్యాస్టింగ్ ద్వారా జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు.వివిధ మున్సిపాలిటీలలోని పోలింగ్ కేంద్రల్లో పోలింగ్ కేంద్రం లోపల ఓటింగ్ సరళి, పోలింగ్ కేంద్ర బయట ఓటర్ల రద్దీ వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.అలాగే పోలింగ్ జరుగుతున్న తీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు.రిపోర్ట్ లను సూచించిన సమయం ప్రకారం ప్రతి రెండు గంటలకు ఒకసారి తెలియజేయాలని అధికారులను ఆదేశించారు.

## అశ్వరావుపేట పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత.

- పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వాగ్వాదం.



అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 11, తెలంగాణ పత్రిక.

అశ్వరావుపేట మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 8వ వార్డు పరిధిలోని ఒక పోలింగ్ కేంద్రం వద్ద స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఓటర్లు టిక్ మార్క్ చేసిన జాబితాను గుర్తుతెలియని వ్యక్తులు బయటకు తీసుకెళ్లినట్లు ఆరోపణలు రావడంతో వివాదం తలెత్తింది. ఈ విషయం పై సంబంధిత వార్డు అభ్యర్థి రిటర్నింగ్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చెలరేగింది. పోలింగ్ కేంద్రం పరిసరాల్లో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు, ఎన్నికల అధికారులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నిబంధనలకు విరుద్ధం గా ఎవరైనా వ్యవహరించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారు లు స్పష్టం చేశారు. ఇరు వర్గాలను నచ్చజెప్పడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. పోలింగ్ ప్రక్రియకు ఎటువంటి అంతరాయం కలగ కుండా అధికారులు చర్యలు చేపట్టగా, అనంతరం ఓటింగ్ సాధారణంగా కొనసాగింది. మొత్తం మీద పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## మల్లారెడ్డిపల్లిలో బాధిత కుటుంబానికి రూ 10,000 అందజేసిన మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి..

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 11 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం మల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఈర్నాల రాజు( 12) 10 ఫిబ్రవరి మంగళవారం రోజున ప్రమాదవశాత్తు బావిలో పడి చని పోయాడు.అట్టి విషయాన్ని తెలుసుకున్న మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి తన అనుచరు లతో కలిసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, వారికి ప్రగాఢమైన సానుభూతిని తెలియజేసినారు. అనంతరం 10,000 రూపాయల ఆర్థిక సహకారం అందజేసినారు. తన వెంట ఈ కార్యక్రమంలో వీణవంక మండల ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు పల్లెర్ల కిరణ్ గుప్తా, మేకల కోమాల్ రెడ్డి, తొమ్మిదవ వార్డు సభ్యులు గంధం ప్రశాంత్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## సోమేష్ యాదవ్ గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీశైలానికి 120 మంది శివస్వాములు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 11:

గాజులరామారం నల్ల గుట్ట సన్నిధానం నుంచి సోమేష్ యాదవ్ గురు స్వామి ఆధ్వర్యంలో 120 మంది శివ స్వాములు బుధవారం శ్రీశైలానికి బయలు దేరారు. ఈ సందర్భంగా నల్లగుట్ట సన్నిధానంలో శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గురుస్వామి సోమేష్ యాదవ్ శివస్వాములకు దీక్షా నియమాలను గుర్తు చేస్తూ, శివానుగ్రహంతో శ్రీశైలం ప్రయాణం శాంతియుతంగా సాగాలని ఆకాంక్షించారు. “ఓం నమః శివాయ”, “హర హర మహా దేవ” అంటూ శ్రీశైలానికి శివభక్తులు బయలుదేరారు.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11, తెలంగాణ పత్రిక

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ బుధవారం పరిశీలించారు. కుసుమ రామయ్య ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రం, నెహ్రూనగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇందిరా నగర్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సరళిని, హెల్ప్ డెస్క్, మెడికల్ క్యాంప్ ను పరిశీలించారు. పరిశీలనలో ఆర్డీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## వెబ్ కాస్టింగ్ సెంటర్‌ను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11, తెలంగాణ పత్రిక

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సెంటర్ ద్వారా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ కొనసాగుతుండగా, ఐడీఓసీలోని సెంటర్ ద్వారా పరిశీలించారు. సెంటర్ లోని సిబ్బందికి సూచనలు చేశారు. పరిశీలనలో ఈడీఎం శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, శ్రావణ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అత్యవసర నిర్వహణ పనుల కారణంగా( గురువారం) విద్యుత్ సరఫరా లో అంతరాయం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 11 తెలంగాణ పత్రిక

ఏ ఈ వినయ్ కుమార్ రెడ్డి తెలిపిన వివరాలు 1) బాలాజీ హిల్స్ ఫీడర్ సమయం: ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 01:00 వరకు ఉత్తర బాలాజీ హిల్స్, రాజశేఖర్ కాలనీ, బాలాజీ హిల్స్, పశ్చిమ బాలాజీ హిల్స్, తూర్పు బాలాజీ హిల్స్, మెక్‌డోవెల్ కాలనీ, న్యూ రామ్ నగర్, న్యూ హేమా నగర్, ఆదర్శ్ నగర్ 2) అయ్యప్ప ఆలయ ఫీడర్ సమయం: మధ్యాహ్నం 02:30 నుండి సాయంత్రం 05:30 వరకు తూర్పు బాలాజీ హిల్స్, శ్రీనివాస కాలనీ, పద్మావతి కాలనీ, స్వరూప్‌నగర్ లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఈ అసౌకర్యానికి చింతిస్తున్నాము. అంతరాయ సమయంలో వినియోగదారులు అవసరమైన ఏర్పాట్లు చేసి సహకరించాలని అభ్యర్థించారు.

## చిన్నారిని చితక బాదిన అంగన్వాడీ టీచర్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండలం వెంకటాపూర్ గ్రామం లో కొంపెల్లి విజయ్ అతని కొడుకు విధ్వంత్ అంగన్వాడి పాఠశాలలో చదువుకుంటున్నాడు అందులో అంగన్వాడి ఓ టీచర్ చిన్నారిని చితక బాదడంతో కన్నుకు గాయమైంది. దీంతో కుటుంబ సభ్యులు ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తమ కొడుకు ని అకారణంగా ఇష్టం వచ్చినట్లు కొట్టిన అంగన్వాడీ టీచర్ పై చర్యలు తీసుకోవాలని చిన్నారి తల్లిదండ్రులు కోరుతున్నారు...

# ఇస్నాపూర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న నీలం మధు

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 11 తెలంగాణ పత్రిక



ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. చిట్కుల్ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. నాలుగో వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో ఉన్న తన సతీమణి నీలం కవితతో పాటు కుమార్తెలు సింధుజ, కీర్తి కూడా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన నీలం మధు, స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఓటరు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటే శక్తివంతమైన ఆయుధమని, ప్రతి ఒక్కరూ ఓటు వేసి ప్రజాస్వామ్య బలోపేతానికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# భక్తుల పై మల్లికార్జున స్వామి కృప ఉండాలి

– ఇరుముడి కార్యక్రమంలో ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 11:



భ్రమరాంబ మల్లికార్జున స్వామి కృపా కటాక్షాలు శివస్వాములు, భక్తులందరిపై సంపూర్ణంగా ఉండాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ ఆకాంక్షించారు. గాజులరామారం డివిజన్ పరిధిలోని నల్లగుట్టపై ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి (చిన్న శ్రీశైలం) దేవాలయంలో శివ గురుస్వామి, ఆలయ ధర్మకర్త దూదిమెట్ల సోమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇరుముడి కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ, మాలధారణ అనేది అత్యంత కఠినమైన దీక్ష అని, ఈ 41 రోజుల దీక్షతో భక్తుల్లో ఆత్మశుద్ధి, క్రమశిక్షణ, భక్తి మరింత బలపడుతుందని తెలిపారు. ఈ పవిత్ర దీక్ష ఫలితంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆశీస్సులు శివస్వాములు మాత్రమే కాకుండా సమస్త భక్తుల పై ఉండాలని ప్రార్థించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించిన ఈ ఇరుముడి కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగగా, భక్తులు భక్తి పారవశ్యంతో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శివ గురుస్వాములు పెంటయ్య, యాది లాల్, సురేష్ రెడ్డి, లవీర్ రెడ్డబోయిన, కృష్ణా రెడ్డి, యాదమ్మ, రాజు, గాజులరామారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, నాయకులు ఫిరోజ్, ప్రవీణ్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## చండీయాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 11 తెలంగాణ పత్రిక

మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని కృష్ణానగర్ శ్రీశ్రీశ్రీ మైసమ్మ పోచమ్మ నాగ దేవతల ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన చండీయాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాజీ కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదానం ప్రారంభించారు. ఆలయ కమిటీ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని శాలువాతో సత్కరించి అమ్మవారి ఆశీస్సులు అందించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సుఖేందర్ రెడ్డి వైస్ చైర్మన్ సాయన్న అధ్యక్షులు రామచంద్రమూర్తి సెక్రటరీ పల్లె శ్రీనివాస్ రెడ్డి సలహాదారులు మల్లారెడ్డి, అంజయ్య గౌడ్ రాజయ్య బాలయ్య గౌడ్ చారి కిష్టారెడ్డి ఎల్లయ్య గౌడ్ జయమ్మ, సుజాత, కృష్ణవేణి, అనిత, నాగలక్ష్మిమాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య సత్యనారాయణ యాదవ్, మహేష్ యాదవ్, మస్త మణి, ధనరాజ్ గౌడ్ బీజేపీ డివిజన్ అధ్యకులు రాంప్రదీప్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంథం నాగేశ్వరరావు, కాసం మహిపాల్ రెడ్డి, నెమురి మహేష్, వంజరి ప్రవీణ్ కరిపే, బోదాసు లక్ష్మీనారాయణ, మధు ముదిరాజ్, మల్లేష్ గౌడ్, దేవేందర్ కుమార్, నవీన్, కుమార్, హరినాథ్ రెడ్డి, దామెర కుమార్, నగేష్ , శేఖర్ గౌడ్, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

– పోలింగ్ సరళి సందర్శన

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11, తెలంగాణ పత్రిక



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసిన కుసుమ రామయ్య ఉన్నత పాఠశాల అలాగే సిరిసిల్ల గీతా నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మున్సిపల్ పరిధిలోని ఇప్పలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. హెల్ప్ డెస్క్, మెడికల్ క్యాంప్ ను, ఓటింగ్ సరళిని సందర్శించి.. అధికారులతో మాట్లాడారు. అనంతరం వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో .. అలాగే 20 వ వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రంలో పరిశీలించారు. వేములవాడ లోని సినారె కళామందిరంలో రిసెప్షన్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం గాంధీ నగర్ లోని గ్రీన్ పోలింగ్ కేంద్రంలో పరిశీలించారు. పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్ ,తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్, టీపీఓ అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.

కోదాడ: ఫిబ్రవరి 11(తెలంగాణ పత్రిక)



మున్సిపల్ ఎన్నికల సందర్భంగా స్థానిక కోదాడ మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో 34వ పోలింగ్ బూత్ నందు తమ ఓటు హక్కును వినియోగించుకున్న రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి,వారితో పాటు టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో 117 మున్సిపల్ 6 కార్పొరేషన్ స్థానాల్లో 90% కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని. ప్రతిపక్షాలు మాట్లాడేది మొత్తం అబద్దాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఈ మున్సిపల్ ఎన్నికల్లో స్పష్టమైన తీర్పు ఇవ్వబోతున్నారని. రెండేళ్ల అసెంబ్లీ ఎన్నికల్లో మేమే గెలిచినం ఆ తర్వాత సికింద్రాబాద్ మరియు పార్లమెంట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచామన్నారు. అలాగే ఉచిత సన్న బియ్యం, అందరికీ రేషన్ కార్డులు, మరియు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత విద్యుత్, ఈ సంక్షేమ పథకాల వలన ప్రజల్లో మాకు మంచి పేరు వచ్చిందని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు దూసుకుపోతుందని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మేమే మరో ఎనిమిదేళ్లు మేమే ఉంటాం కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమన్నారు.

## కేటీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు: అద్దంకి దయాకర్ పై బీఆర్ఎస్ నాయకుల ధ్వజం

- వెంటనే కేటీఆర్‌కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు అద్దంకి దయాకర్‌ను ఖండించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, కేటీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కీలకంగా పనిచేసిన నాయకుడని, ఆయనపై అనుచిత వ్యాఖ్యలు సరికాదని అన్నారు. వెంటనే కేటీఆర్‌కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అద్దంకి దయాకర్ దళిత సమాజం నుండి ఎమ్మెల్సీగా ఉండి గతంలో కేసీఆర్ ఇచ్చిన దళిత బంధును కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తే ఒక్కనాడు కూడా నిరసన వ్యక్తం చేయలేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఈ పత్రికా సమావేశంలో పట్టణ మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోమ్మేట రాజు, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, ఈ కార్యక్రమంలో ముక్క మల్లయ్య, యండి. జహంగీర్, సుంచు కృష్ణ, శీలం వెంకటేష్, తలారి గొండయ్య, నర్సయ్య, శేఖర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ హైదరాబాద్ పునర్వ్యవస్థీకరణలో గిరిజనులకు 10 శాతం వాటా కావాలి

- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ కు వినతిపత్రం అందజేత.
- ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక)



గ్రేటర్ హైదరాబాద్ మహానగర పాలక సంస్థను మూడు నగర పాలక సంస్థలుగా పునర్వ్యవస్థీకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నం.55 జారీ చేసిన నేపథ్యంలో, కొత్తగా ఏర్పడనున్న కార్పొరేషన్లలో గిరిజనులకు తగిన రాజకీయ ప్రతినిధిత్వం కల్పిస్తూ కనీసం 10శాతం డివిజన్లను రిజర్వు చేయాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తెలంగాణ నాయకులు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. హైదరాబాద్ నగర పాలక సంస్థ, సైబరాబాద్ నగర పాలక సంస్థ, మల్కాజ్గిరి నగర పాలక సంస్థల విభజనలో గిరిజనులకు న్యాయమైన వాటా దక్కేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. నగరాభివృద్ధిలో గిరిజనులు కూడా సమాన భాగస్వాములుగా ఉండాలంటే రాజకీయ రిజర్వేషన్ అత్యవసరమని నాయకులు పేర్కొన్నారు. రిజర్వేషన్ లేకుంటే భవిష్యత్తులో గిరిజనులు రాజకీయంగా వెనుకబడే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జాతీయ ఎస్టీ కమిషన్ జోక్యం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోహన్ సింగ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బస్కి నాయక్, కోశాధికారి సీతారాం నాయక్, అశోక్ రాథోడ్, రాష్ట్ర కార్యదర్శి రామావత్ విష్ణు నాయక్, స్వామి నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# గ్రామంలో మద్యం అమ్మితే రూ. లక్ష ఫైన్

- పట్టిస్తే రూ.20 వేలు నజరానా
- గ్రామంలో మద్య నిషేధ తీర్మానం
- ఇక ఈ రోజు నుంచే అమల్లోకి..!
- ఎన్నికల లో ఇచిన హామీ ప్రకారం ఈ నిషేధం

నార్సింగి ఫిబ్రవరి 11 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా నార్సింగి మండలం శంకాపూర్ గ్రామంలో బెల్ట్ షాపుల నిర్వహణను పూర్తిగా నిలిపివేయాలని గ్రామస్తులు ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ మేరకు బుధవారం గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ సంతోష్,ఉప సర్పంచ్ మహేష్ ,వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో విస్తృత చర్చ అనంతరం మద్యనిషేధ తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధం సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,సంతోషంగా జీవించాల్సిన కుటుంబాలు మద్యం కారణంగా చెల్లాచెదురు అవుతున్నాయని మద్యానికి బానిసైన వారి ఆరోగ్య పరిస్థితులు రోజురోజుకు క్షీణించి అనారోగ్యానికి గురవుతున్నారన్నారు.గ్రామంలో బెల్ట్ షాపుల వల్ల యువత చెడు అలవాట్లకు లోనవడం,కుటుంబాల్లో గొడవలు పెరగడం,శాంతిభద్రతలకు విఘాతం కలగడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్తులు,యువజన సంఘాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో మద్యం విక్రయాలపై పూర్తి నిషేధం విధించాలని అక్రమ విక్రయాలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.ఎవరైనా తీర్మానానికి వ్యతిరేకంగా మద్యం అమ్మినట్లయితే వారికి 1 లక్ష రూపాయల జరిమానా,కొన్నవారికి 50,000 విధించాలని అదేవిధంగా ఎవరైనా మద్యం అమ్మేటప్పుడు పట్టించిన వారికి 20000 రూపాయల నజరానా ఇస్తామని తీర్మానం చేశామని తెలిపారు.గ్రామంలో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామాభివృద్ధి,సామాజిక ప్రశాంతత కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ నిరంతర్ మిలాప్, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది





రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 11,(తెలంగాణ పత్రిక)

మెకానైజ్డ్ ఇన్ఫాంట్రీ రెజిమెంట్ ఆధ్వర్యంలో మిషన్ నిరంతర్ మిలాప్, కార్యక్రమం ఫిబ్రవరి 11, 2026న ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు సైనిక్ ఆరంగహర్ కాంప్లెక్స్, సోమాజిగూడ, హైదరాబాద్ లోని రీజనల్ సైనిక్ సంక్షేమ కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా శ్రీనేష్ కుమార్ నోరి, ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి, రంగారెడ్డి మరియు హైదరాబాద్ వారు మాట్లాడుతు,మిషన్ నిరంతర్ మిలాప్, నిజంగా మాజీ సైనికులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ఎంతగానో ఉపయోగ పడుతుంది అని, ఎంతో దూరం నుండి ఈ టీమ్ వచ్చి ఇక్కడ మాజీ సైనికులతో ముఖాముఖీగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కార మార్గాన్ని చెప్పడం అనేక మంది మాజీ సైనికులు వారి కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇంత మంచి ఆలోచనతో దేశంలో ని వివిధ ప్రాంతాలను సందర్శించి వారి సమస్యలను పరిష్కారిస్తున్న మిషన్ నిరంతర్ మిలాప్, వారి టీమ్ ను మరియు ఈ ఆలోచన చేసిన లెఫ్టినెంట్ జనరల్ పి. ఎస్. శేఖావత్, పివిఎస్ఎం, ఏవిఎస్ఎం, ఎస్ఎం వారికి కృతజ్ఞతలు తెలియ జేశారు. మెకనైజ్డ్ ఇన్ఫెంట్రీ రెజిమెంట్ వారు లెఫ్టినెంట్ జనరల్ పి. ఎస్. శేఖావత్, పివిఎస్ఎం, ఏవిఎస్ఎం, ఎస్ఎం ఆధ్వర్యంలో ఈ నిరంతర మిలాప్ టీమ్ మాజీ సైనికులను, వీర నారీలను (యుద్ధ వితంతువులను) మరియు వారి కుటుంబ సభ్యులను కలిసి వారి సంక్షేమానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించే ఉద్దేశంతో దేశవ్యాప్త ప్రచారంలో భాగంగా పనిచేస్తుంది. ఈ సందర్భంగా ఈరోజు రంగారెడ్డి జిల్లా హైదరాబాద్ నందు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. వివిధ హోదాలలో ఉన్న అధికారులు, సిబ్బంది పాల్గొని సైనికుల సమస్యలను, వీర నారీలు మరియు వారి కుటుంబాల సమస్యలను విని వారికి సానుకూల సలహాలు ఇచ్చి వాటిని అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా,మాజీ సైనికులు మరియు వారి కుటుంబాలకు సంబంధించిన వివిధ సమస్యలను పరిష్కరించడానికి అధికారులు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో కింది సమస్యలను పరిష్కరించారు, పేరు పుట్టిన తేదీ మార్పు (పెండింగ్ సమస్యలతో సహా) సంక్షేమ పథకాలు మరియు విధానాలు స్పర్శ్ సమస్యలు, పి, పి, ఓ,నవీకరణ పెండింగ్‌లో ఉన్న ఇతర క్లైమ్స్,ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ సైనికులు, వీర నారీలు మరియు వారి కుటుంబాలు మిషన్ నిరంతర్ మిలాప్ టీమ్ చేసిన కృషిని ప్రశంసించారు..

## ఇస్నాపూర్‌లో ఓటు హక్కు వినియోగించిన కాంగ్రెస్ అభ్యర్థి శోభా కృష్ణారెడ్డి



పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 11 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా, ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఇస్నాపూర్ మాజీ ఉపసర్పంచ్, పటాన్ చెరువు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు, అలాగే ఇస్నాపూర్ మున్సిపాలిటీ 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శోభా కృష్ణారెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజలు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగలాంటివని, ప్రతి ఓటు అమూల్యమని ఆమె పేర్కొన్నారు.

## మహిళా సంఘ భవనానికి భూమిపూజ



ఇల్లంతకుంట ఫిబ్రవరి 11 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘాల కోసం నిర్మించనున్న భవనానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ 10 లక్షలు నిధులు మంజూరు చేయగా సర్పంచ్ నేరెళ్ల విజయ్ గౌడ్ ఆధ్వర్యంలో పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాల నిర్వహణకు ఈ భవనం ఉపయోగపడనుందని తెలుపారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, ఏఈ రాజేష్, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కట్ట సౌమ్య, నాయకులు, వార్డు సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంద్రేశంలో ప్లాస్టిక్ గోదాంలో అగ్నిప్రమాదం

- మూడు కిలోమీటర్ల దూరం వరకు దట్టమైన పొగలుస్థానికుల్లో ఆందోళన



పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 11 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా ఇంద్రేశంలో ప్లాస్టిక్ తుక్కు గోదాంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గోదాంలో నిల్వ ఉంచిన ప్లాస్టిక్ వ్యర్థాలు మంటలు అంటుకోవడంతో అవి దావానంలా వ్యాపిస్తున్నాయి. దట్టమైన పొగలు దాదాపు మూడు కిలోమీటర్ల దూరం నుంచే కనిపిస్తున్నాయి. గోదాం చుట్టూ ఎత్తైన రేకుల గోడలు ఉండడంతో లోపలి పరిస్థితి స్పష్టంగా కనిపించకపోవడం వల్ల మంటలను అదుపు చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఘటనాస్థలికి అగ్నిమాపక శకటాలు చేరకపోవడంతో మంటలు మరింతగా వ్యాపిస్తున్నాయి. ఈ ఘటనతో పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు తక్షణ చర్యలు తీసుకుని మంటలను అదుపులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

## అటెండర్ సాయిలు మృతి కి సంతాపం తెలిపిన తహశీల్దార్

మోతె , పిబ్రవరి 11 తెలంగాణ పత్రిక



బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న కాంపాటి సాయిలు మంగళవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందడం తో తహసీల్దార్ యం వెంకన్న మృతుని గ్రామం సిరిపురం వెళ్ళి కుటుంబాన్ని సందర్శించి మృతినికి నివాళ్ళు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ కార్యక్రమం లో సహా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే



మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 11:(తెలంగాణ పత్రిక):-

భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని మిర్యాలగూడ పట్టణ ప్రజలను మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. దీనిలో భాగంగా బాపూజీ నగర్‌లోని వడ్డెర సంఘం భవనంలో నల్లమోతు భాస్కర్, ఆయన సతీమణి నల్లమోతు జయ, తనయుడు సిద్దార్థ, కోడలు రాణి వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మిర్యాలగూడ పట్టణ ప్రగతి నిరాటంకంగా జరగాలంటే ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటింగ్ శాతాన్ని పెంచాలని కోరారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధన ఓటు అనే వజ్రాయుధంతో సాధ్యమని అన్నారు. ప్రతీ ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

## వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియ పై నిశిత పర్యవేక్షణ: జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 తెలంగాణ పత్రిక

మునిసిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ కంట్రోల్ రూమ్ నుంచి జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేట పట్టణాల్లో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేటలలో ఏర్పాటు చేసిన మొత్తం 80 పోలింగ్ కేంద్రాల కార్యకలాపాలను, పోలింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కార్యాలయం తో పాటు రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం కూడా నేరుగా వెబ్‌కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండేలా సాంకేతిక సదుపాయాలను సమర్థవంతంగా వినియోగిస్తున్నామని వెల్లడించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు భద్రతా ఏర్పాట్లు, మౌలిక వసతులు, సిబ్బంది నియామకం తదితర అంశాల్లో పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి,పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 11

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. కొత్తగూడెం,ఇల్లందు అశ్వరావుపేటల లోని పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సరళని పరిశీలించి అక్కడ విధుల్లో ఉన్న అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాలతో పాటు ఇల్లందులో స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద బందోబస్తును పరిశీలించారు. మూడు మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.

## రాజ్యాంగాన్ని ఖూనీ చేశారు పదవుల కోసం ప్రజలను మోసం చేశారు

- చందానగర్ లో రాజ్యాంగ నిర్మాత సాక్షిగా పిరాయిశీపు దారులపై శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ నిప్పులు
- పదవుల కోసం విలువలు తాకట్టు.. స్వలాభం కోసం డివిజన్ల తాకట్టు
- గడువు ముగిసినా పాపం పోదు.. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టాల్సిందే!
- నాడు అధికారంలో ఉన్న కారులో షికారు..నేడు అధికారం లో ఉన్న చేతిలో చేయి
- రాజ్యాంగం నుండి తప్పించుకున్నా ప్రజా కోర్టులో శిక్ష తప్పదు

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 11,(తెలంగాణ పత్రిక)



శేరిలింగంపల్లి నియోజకవర్గం బీ.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకుల,కార్యకర్తల ఆధ్వర్యంలో అంబెడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి, ప్రజాస్వామ్యానికి పునాది అయిన రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ, గెలిపించిన ప్రజలకు, పార్టీకి వెన్నుపోటు పొడిచిన కొంత మంది కార్పొరేటర్ల పాపాలకు నిష్కృతి లేదని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ శ్రేణులు మండిపడ్డాయి. నేటితో కార్పొరేటర్ల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో.. బీఆర్ఎస్ నాయకులు స్థానిక అంబేత్కర్ విగ్రహం వద్ద వినూత్న రీతిలో నిరసన తెలిపారు. రాజ్యాంగం రాసిన మీ సాక్షిగానే.. రాజ్యాంగ స్ఫూర్తిని చంపేసిన ఫిరాయింపుదారులను ప్రజలు రాబోయే ఎన్నికల్లో తమ ఓటు ద్వారా శిక్షించాలి.

**నాడు కారులో షికారు.. నేడు చేతిలో చేయి!**

బీఆర్ఎస్ పార్టీ టికెట్‌పై గెలిచి, రెండేళ్లు పదవిని అనుభవించి, తీరా అధికారం మారగానే నైతిక విలువలను వదిలేసి కాంగ్రెస్ గూటికి చేరడాన్ని బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా తప్పుబట్టారు. అంబేత్కర్ గారు రాసిన రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ (పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం)ను వీరు తుంగలో తొక్కారు. పదవులకు రాజీనామా చేయకుండా పార్టీ మారడం అంటే.. పరోక్షంగా రాజ్యాంగాన్ని, బాబాసాహెబ్‌ను అవమానించడమే అని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం స్వలాభం కోసమే ఈ జంపింగ్‌లు జరిగాయని, దీనిని ప్రజలెవరూ హర్షించడం లేదని పేర్కొన్నారు.

**ప్రజా కోర్టులో శిక్ష తప్పదు**

అంబేత్కర్ విగ్రహం సాక్షిగా బీఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో వేడి పుట్టించాయి. నేటితో మీ పదవీ కాలం ముగిసింది, రేపటి నుంచి మీరు కూడా 'మాజీ' లే, ఏ ముఖం పెట్టుకుని మళ్లీ ఓట్లు అడగడానికి వస్తారు? అని ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికై, రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తించిన ఈ మాజీ లకు రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

**పిరాయింపు దారులను డివిజన్ల నుంచి తరిమికొట్టండి**

అవకాశవాద రాజకీయాలకు పాల్పడిన వారిని, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వదిలివెళ్ళిన వారిని మళ్లీ డివిజన్లలో అడుగుపెట్టనివ్వొద్దు. ఓటు అనే ఆయుధంతో వారికి బుద్ధి చెప్పండి అని బీఆర్ఎస్ నేతలు ప్రజలను కోరారు. ఇలాంటి వారికి టికెట్లు ఇస్తే చిత్తుగా ఓడించేందుకు శేరిలింగంపల్లి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అంబేత్కర్ సాక్షిగా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

**ముగిసిన అధికారం.. మిగిలిన అపవాదు**

అధికారం శాశ్వతం కాదని, నమ్ముకున్న సిద్ధాంతం, నిలబడ్డ విలువలెప్పుడూ చరిత్రలో నిలిచిపోతాయని, కానీ ఈ ఫిరాయింపు ప్రజాప్రతినిధులు చరిత్రహీనులుగా మిగిలిపోతారని స్థానిక నేతలు ఎద్దేవా చేశారు..

## నూతన మున్సిపల్ ఎన్నికలు- బ్యాలెట్ బాక్సుల్లో బందీ అయిన అశ్వరావుపేట తీర్పు

- విజయం మాదే అంటూ రెండు పక్షాల ధీమా
- అక్కడక్కడ ఎన్నికల నియమావళి ఉల్లంఘన
- ఆరోపణలు- అత్యుత్సాహం వివాదాలకు దారి

అశ్వరావుపేట ఆర్సి, ఫిబ్రవరి 11, తెలంగాణ పత్రిక.




అశ్వరావుపేట నూతన మున్సిపాలిటీ ఎన్నికలు ఉత్కంఠభరిత వాతావరణంలో ప్రారంభమై, సాయంత్రానికి ప్రశాంతంగా ముగిశాయి. “నువ్వా నేనా” అన్న రాజకీయ సవాళ్ల మధ్య జరిగిన ఈ పోరులో ఓటర్లు భారీగా పాల్గొని తమ తీర్పును బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తం చేశారు. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలు కనిపించగా, సాయంత్రం వరకు అదే ఉత్సాహం కొనసాగింది.

**ఉత్సాహభరితంగా పోలింగ్.**

ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటలకు అధికారికంగా ముగిసింది. క్యూలో ఉన్న ఓటర్లందరికీ అవకాశం కల్పించిన తరువాత పోలింగ్ ప్రక్రియ పూర్తయింది. మహిళలు, యువత, వృద్ధులు పెద్ద ఎత్తున ఓటు హక్కు వినియోగించుకున్నారు. కొన్ని వార్డుల్లో అధిక శాతం పోలింగ్ నమోదవడం పోటీ తీవ్రతను ప్రతిబింబించింది.

**అక్కడక్కడ నియమావళి ఉల్లంఘన ఆరోపణలు.**

పోలింగ్ సమయంలో కొన్ని ప్రాంతాల్లో ఎన్నికల నియమావళి ఉల్లంఘన ఆరోపణలు వినిపించాయి. పోలింగ్ కేంద్రాల సమీపంలో పార్టీ శిబిరాలు ఏర్పాటు చేయడం, ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు జరిగినట్టు ప్రత్యర్థి వర్గాలు ఆరోపించాయి. కొన్నిచోట్ల అత్యుత్సాహంతో ఓటు వేసిన గుర్తును బయటకు వచ్చి ఇతరులకు చూపించడం, ఎవరికి ఓటు వేశామో ప్రకటించడం వంటి సంఘటనలు చోటుచేసుకున్నట్లు సమాచారం. ఇది రహస్య ఓటు విధానానికి విరుద్ధమని అధికారులు హెచ్చరించారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు.

**స్వల్ప వాగ్వాదాలు.**

చోటుచేసుకున్నప్పటికీ, పోలీసులు వెంటనే జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. మొత్తంగా పెద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ ముగియడం గమనార్హం.

**కట్టుదిట్టమైన భద్రతలో బ్యాలెట్ బాక్సులు.**

పోలింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ బాక్సులను అధికారుల సమక్షంలో సీల్ చేసి, కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తులో స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో భద్రపరిచినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. లెక్కింపు వరకు నిరంతర భద్రత ఏర్పాటు చేశారు.

**అధికార పార్టీ ధీమా.**

పోలింగ్ ముగిసిన వెంటనే అధికార పార్టీ నాయకులు అభివృద్ధి అజెండాకు ప్రజలు మద్దతు తెలిపారని పేర్కొన్నారు. రాష్ట్ర సహకారంతో మున్సిపాలిటీలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు ఓటర్లు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ధీమా వ్యక్తం చేశారు. “చైర్‌పర్సన్ పదవి మా ఖాతాలో పడటం ఖాయం” అంటూ వ్యాఖ్యానించారు.

**ప్రతిపక్షం విశ్వాసం.**

ప్రతిపక్ష పార్టీ నేతలు మాత్రం ప్రజలు మార్పు కోసం తీర్పు ఇచ్చారని అంటున్నారు. స్థానిక సమస్యలు, పన్నుల భారంపై ప్రజల్లో ఉన్న అసంతృప్తి తమకు అనుకూలంగా మారిందని పేర్కొన్నారు. కీలక వార్డుల్లో తమకు ఆధిక్యం ఉందని, ఫలితాలు తమకు అనుకూలంగా ఉంటాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**కౌంటింగ్ పై ఉత్కంఠ.**

అశ్వరావుపేట ప్రజల తీర్పు ఇప్పుడు బ్యాలెట్ బాక్సుల్లో బందీ అయింది. ఓట్ల ఫలితాలు మారే అవకాశం ఉన్న నేపథ్యంలో కౌంటింగ్ రోజుపై ఆసక్తి పెరిగింది. చైర్‌పర్సన్ పీఠం ఎవరి దక్కుతుందన్నదే ప్రధాన చర్చగా మారింది. అధికార పార్టీ విజయోత్సాహంలో ఉండగా, ప్రతిపక్షం కూడా “విజయం మాదే” అంటూ గట్టి నమ్మకం వ్యక్తం చేస్తోంది. తుది ఫలితాలు వెలువడే వరకు రాజకీయ ఉత్కంఠ కొనసాగనుంది.

## జిల్లా కలెక్టర్ 100% పోలింగ్ లక్ష్యాన్ని నీరు కార్చిన క్రిందిస్థాయి అధికారులు

- బూత్ స్థాయి అధికారులు వార్డుల వారిగా ఓటర్ స్లిప్పు పంపిని చేయకపోవడం
- బూత్ లో పై అధికారుల కాంటాక్ట్ నెంబర్లతోకూడిన ప్రింటేడు పెపర్ లేకపోవడం
- మున్సిపాలిటీ ఓటరుపోర్టల్ లింక్ గురించి బూత్ స్థాయి అధికారులకు అవగాహన కల్పించక పోవడం

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 11 ఫిబ్రవరి



జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీ లలో 100% ఓటింగ్ లక్ష్యంగా రాబట్టలని కంకణం కట్టుకున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్‌రాజ్ అధే దిశగా ముందుకెల్తు అధికారులను బూత్ స్థాయి అధికారులను సమన్వయ పరుస్తు లక్ష్యం దిశగా పనిచేస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్‌కి క్రిందిస్థాయి అధికారుల నిర్లక్ష్యం అనుకున్న లక్ష్యాన్ని నేరవేర్చలేకపోయింధి. బూత్ స్థాయి అధికారులు వార్డుల వారిగా ఓటర్ స్లిప్పు పంపిని చేయకపోవడం,పోలింగ్ బూతుల వద్ద ఓటర్లకు ఎవైనా సమస్యలు వస్తే బూత్ స్థాయి అధికారుల వారి పై అధికారుల కాంటాక్ట్ నెంబర్లతోకూడిన ప్రింటేడు పెపర్ లేకపోవడం ఓటర్లు తమా ఓటర్ల కార్డులు ఆధార్ కార్డులు పట్టుకొని బూత్లకు వస్తే ఈ వార్డ్ ఆ వార్డ్ అంటూ తిప్పడం కలెక్టర్ తెలిపిన విదంగా మున్సిపాలిటీ ఓటరుపోర్టల్ లింక్ గురించి బూత్ స్థాయి అధికారులకు అవగాహన కల్పించక పోవడం (పై స్థాయీ అధికారులలో కొందరికి వారికే తెలవకపోవటం) ఆ యాప్ లో జిల్లా పెరు మునిసిపాలిటీ పెరు ఓటరు ఐడి నంబర్ ఎంట్రీ చేస్తే ఎ వార్డులో వోటు ఉంది చిరునామ పోలింగ్ బూత్తో సహా ఓటరు కు సంబందించిన సమాచారము వస్తు ఓటరు కు వోటు వేయడనికి ఇబ్బంది లేకుండా ఉంది. ఈ యాప్ అందరికి తెలిసే విదంగా పోలింగ్ బూతుల వద్ద ఏర్పాట్లు చేస్తే వోటర్లకు ఉపయోగంగా ఉండెధని పలువురు అభిప్రాయపడ్డారు. పైనా కారనాల వల్ల మునిసిపాలిటీ ఓటర్ ల 100% లక్ష్యం అనే కలెక్టర్ లక్ష్యం నేరవేరలేకపోయింది.

# మూడు గంటల వరకు జిల్లాలో 65.18 శాతం పోలింగ్ నమోదు

**- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 11

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో మధ్యాహ్నం 3.00 గంటల వరకు మొత్తం 65.18 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా ఎన్నికల అధికారి & కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్ తెలిపారు. జిల్లాలోని 3 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కొనసాగుతోందన్నారు. జిల్లాలో మొత్తం 1,85,348 మంది ఓటర్లు ఉండగా, మధ్యాహ్నం 3 గంటల వరకు 1,20,808 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో అశ్వరావుపేట మున్సిపాలిటీలో 70.76 శాతం పోలింగ్ నమోదు కాగా, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లో 66.31 శాతం, ఇల్లందు మున్సిపాలిటీలో 57.87 శాతం పోలింగ్ నమోదైంది. అశ్వరావుపేటలో మొత్తం 16,850 మంది ఓటర్లలో 11,923 మంది ఓటు హక్కు వినియోగించుకోగా, కొత్తగూడెంలో 1,34,775 మంది ఓటర్లలో 89,370 మంది, ఇల్లందులో 33,723 మంది ఓటర్లలో 19,515 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. జిల్లాలోని 106 వార్డుల్లో ఏర్పాటు చేసిన 288 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేపట్టామని, వెబ్‌కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు. ఓటర్లు మిగిలిన సమయంలో కూడా అధిక సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు హాజరై తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి & కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.

# నూతన సర్పంచులు రావడంతో అభివృద్ధి పై ఆశలు

**- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గ్రామాల రూపురేఖలు మారనున్నాయా!**
**- గ్రామాల్లోని ప్రజల ఆకాంక్ష**

ఆత్మకూర్, ఫిబ్రవరి 11, (తెలంగాణ పత్రిక)



ఆత్మకూరు మండలంలోని గ్రామాల్లో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నూతన సర్పంచుల రాకతో అభివృద్ధి పనులపై ఆశలు మళ్లీ చిగురిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు మంజూరై గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని ఆయా గ్రామాల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రహదారుల నిర్మాణం, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు, తాగునీటి సౌకర్యాల మెరుగుదల వంటి పనులు చేపట్టే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు. గ్రామీణాభివృద్ధి పథకాల ద్వారా నిధులు సమకూరితే పలు కాలంగా పెండింగ్‌లో ఉన్న పనులు కూడా పూర్తి అవుతాయని వారు చెబుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు ద్వారా పారిశుధ్యం, విద్యుత్ సదుపాయాలు, వీధి దీపాల ఏర్పాటు, పంచాయతీ భవనాల అభివృద్ధి, సమగ్ర గ్రామాభివృద్ధి వంటి అంశాల్లో పురోగతి సాధ్యమవుతుందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా గ్రామ స్థాయిలో కొత్త నాయకత్వం ప్రజల సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తారని విశ్వసిస్తున్నారు. కొంతకాలంగా నిలిచిపోయిన పనులు తిరిగి ప్రారంభమవడం, కొత్త ప్రాజెక్టులకు ఆమోదం లభించడం ద్వారా గ్రామాల రూపురేఖలు మారుతాయని ఆశిస్తున్నారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని స్థానికులు సూచిస్తున్నారు. మొత్తంగా, నూతన సర్పంచుల నాయకత్వం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధుల మద్దతుతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల ఆశలను నెరవేర్చే దిశగా చర్యలు తీసుకుంటారని గ్రామ ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారు.

# కౌంటింగ్ సిబ్బంది శిక్షణ తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలి

**-జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)11 ఫిబ్రవరి



మెదక్, రామాయంపేట, తూప్రాన్ నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు నియమితులైన కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ తెలిపారు. కౌంటింగ్ విధులకు నియమించబడిన సిబ్బందిని వారి సంబంధిత అధికారులు రెండు రోజులపాటు విధుల నుండి విడుదల చేయాలని ఆదేశించారు. కౌంటింగ్ శిక్షణ తరగతి 12.02.2026 తేదీన ఉదయం 10:30 గంటలకు మెదక్ వెస్లీ జూనియర్ కళాశాల, రామాయంపేట ఎంపీడీవో కార్యాలయం, నర్సాపూర్ బివి.ఆర్.ఐటి కళాశాల, తూప్రాన్ నోబెల్ ఫార్మసీ కళాశాలలో నిర్వహించ బడుతుందని తెలిపారు. నియమితులైన సిబ్బంది అందరూ సమయానికి హాజరై శిక్షణలో పాల్గొనాలని సూచించారు. అలాగే, కౌంటింగ్ విధులు 13 02.2026 తేదీన ఉదయం 7:00 గంటలకు అదే ప్రాంగణంలో ప్రారంభమవుతాయని, అందరూ తప్పనిసరిగా హాజరై తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి ఒక్కరి సహకారం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.

# మన ఊరు - మన బాధ్యత“

**- కొత్తగూడ అభివృద్ధిలో వ్యాపారుల పాత్ర కీలకం, సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ**
**- నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ ఆధ్వర్యంలో, వర్తక వ్యాపారులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, పరిశుభ్రతపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వ్యాపారులు తమ షాపుల ముందు చెత్తను వేయకూడదు. ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు గ్రామ పంచాయతీ ట్రాక్టర్ మీ వద్దకు వస్తుందని, చెత్తను నేరుగా ట్రాక్టర్‌లోనే వేయాలని సూచించారు. రహదారిపై రాకపోకలకు ఇబ్బంది కలిగించేలా షాపుల ముందు వస్తువులను ప్రదర్శించకూడదని, రోడ్లను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టిఫిన్ సెంటర్‌ను రోడ్డుపైన పెట్టకూడదని, రోడ్డు వెడల్పు తగ్గించాలని వ్యాపారస్తులు కోరారు. ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని పూర్తిగా నియంత్రించాలని, లగేజీ కవర్ల రూపం మాపాలని కోరారు. ప్లాస్టిక్ వల్ల పర్యావరణం, మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మాంసం, కూరగాయల విక్రయాలు కూరగాయలు, చికెన్, మటన్ విక్రయించే వారు వ్యర్థాలను రోడ్ల పై పారవేయకూడదని, పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు. వ్యాపారం నిర్వహించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా గ్రామ పంచాయతీ నుండి వ్యాపార లైసెన్స్ తీసుకోవాలని స్పష్టం చేశారు. గ్రామ పరిశుభ్రత మన అందరి బాధ్యత. వ్యాపారస్తులు గ్రామ పంచాయతీ నిబంధనలకు సహకరించి కొత్తగూడను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుమన్ రెడ్డి, వార్డు సభ్యులు, స్థానిక వర్తక సంఘం ప్రతినిధులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన వెల్దుర్తి తహసిల్దార్ శ్రీనివాస్ చారి

వెల్దుర్తిమండల ప్రతినిధి,ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండలం కుక్కునూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనని మండల విద్యాధికారి సీతారాం తో కలిసి మండల తహసిల్దార్ శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం గానే మధ్యాహ్నం భోజనాన్ని అందించాలని వంటగది పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే నాణ్యమైన భోజనాన్ని అందించాలని వారు సూచించారు. పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు రాబోవు పరీక్షల గురించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం అలాగే విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిబంధనలను పాటిస్తూ పారదర్శకంగా విధులు నిర్వహించాలి

**-నర్సాపూర్ ప్రభుత్వ కళాశాలలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన అదనపు ఎస్పీ మహేందర్**




మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 11 ఫిబ్రవరి

బుధవారం నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని మెదక్‌జిల్లా అదనపు ఎస్పీఎస్.మహేందర్ పరిశీలించారు. ఎన్నికల నిర్వహణ కొనసాగుతున్న తీరును, పోలింగ్ కేంద్రంలో అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందితో మాట్లాడి, ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలింగ్ కేంద్రం పరిసర ప్రాంతాల్లో భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలను సహించబోమని అదనపు ఎస్పీ గారు హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసులు పూర్తి స్థాయిలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అక్కడ ఏర్పాటు చేసిన హరిత పోలింగ్ స్టేషన్‌ను కూడా పరిశీలించి, సంబంధిత అధికారులతో కలిసి ఫోటో దిగారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 11

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 48వ డివిజన్‌లో జగ్గు తండ ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఆయన ఓటు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడికి లభించిన అత్యంత విలువైన హక్కు ఓటు హక్కు అని తెలిపారు. ప్రజాస్వామ్యంలో మన గళాన్ని వినిపించడానికి ఓటు హక్కు శక్తివంతమైన సాధనం అని అన్నారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు అశ్వరావుపేట, ఇల్లందు మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, విద్యుత్, భద్రతా ఏర్పాట్లు, అవసరమైన సిబ్బంది నియామకం వంటి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వృద్ధులు, వికలాంగులు ప్రత్యేక అవసరాలు ఉన్న ఓటర్ల కోసం వీల్‌చైర్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అన్ని వర్గాల ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి భయాందోళనలు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, చివరి నిమిషం వరకు వేచి చూడకుండా త్వరితగతిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఓటు వేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, ఫిబ్రవరి 11, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)



కామారెడ్డి మున్సిపాలిటీ లోని వార్డు నెంబర్ 18 లిమ్రా గార్డెన్ సమీపం లో గల ప్రైమరీ స్కూల్, , పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం 55 పోలింగ్ కేంద్రములో బుధ వారం ఉదయం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తన ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని పేర్కొన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు చేరుకొని నిర్భయంగా ఓటు వేయాలని స్థానిక సుపరిపాలనలో భాగస్వాములు కావాలని అన్నారు. ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవకాశం ఉందన్నారు. అన్ని పోలీస్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. దివ్యాంగులు, వృద్ధుల సౌకర్యార్థం ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ర్యాంప్స్ నిర్మించడమే కాక వీల్ చైర్స్ ను అందుబాటులో ఉంచామన్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 17 గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి పోలింగ్ కేంద్రాలకు తీసుకువెళ్లి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

## పట్టణంలో ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్ కలెక్టర్

- ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి





మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 11:(తెలంగాణ పత్రిక):-

రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం రోజు జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లోని 15వ వార్డులో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు 41వ వార్డులోని పోలింగ్ బూత్ 123లో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని. మిర్యాలగూడ పట్టణ ప్రగతి నిరాటంకంగా జరగాలంటే ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటింగ్ శాతాన్ని పెంచాలని కోరారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధన ఓటు అనే వజ్రాయుధంతో సాధ్యమని అన్నారు. ప్రతీ ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం



లక్ష్మణ్ చందా మండల్ రిపోర్టర్ తెలంగాణ దినపత్రిక ఫిబ్రవరి 11

నిర్మల్ జిల్లా లక్ష్మణ్ చందా మండలంలోని మండలంలోని బాబాపూర్ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో బుధవారం శివపార్వతుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాల తో పాటు అభిషేకం పూర్ణహుతి కార్యక్రమాలతో పాటు కల్యాణ వేడుకలు నిర్వహించారు. ఆలయంలోపల స్వామి వారి కల్యాణాన్ని బయట ఉన్న భక్తులు తిలకించేలా ఎల్ఈడీ ప్రొజెక్టర్ ఏర్పాటు చేశారు. అనంతరం స్వామి వారి వ్రతాన్ని కదిలించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు ఈ అన్నదాన కార్యక్రమం లో చుట్టుపక్కల లో ఉన్న గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాబా పూర్ సర్పంచ్ లక్ష్మీ అంజయ్య నర్సాపూర్ డబ్ల్యా సర్పంచ్ రేణి మల్లేష్ యాదవ్ శ్రీ రాజరాజేశ్వర దేవాలయ ఆలయ కమిటీ చైర్మన్ మాదబోయిన రవి రెండు గ్రామాల ఉపసర్పంచులు బాబా పూర్ సురేష్ రెడ్డి నర్సాపూర్ శాతం నరేష్ ఆలయ అర్చకులు గంగాధర్ పంతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మోడల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



కామారెడ్డి,ఫిబ్రవరి 11, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బుధవారం ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు .ఈ సందర్భంగా జిల్లాలోని ఎల్లారెడ్డి మున్సిపాలిటీ లో మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందనీ, ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాలో పోలింగ్ 100 శాతం నమోదు కావాలని ఆకాంక్షించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే రమణారెడ్డి

కామారెడ్డి , ఫిబ్రవరి 11, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఉదయం 7 గంటలకు అరకొరగా ఓటర్లతో ప్రారంభమైన పోలింగ్ ఇప్పుడిప్పుడే పుంజుకుంటోంది. సాయంత్రం 5 గంటల వరకు సమయం ఉండటంతో ఓటర్లు ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు. జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలలో 1,49,525 మంది ఓటర్లు ఉండగా ఉదయం 9 గంటల వరకు 8,970 మంది మాత్రమే ఓటుహక్కు వినియోగించుకోగా కేవలం 6శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. కామారెడ్డి మున్సిపాలిటీలో 99,313 మంది ఓటర్లకు 3,662 మంది ఓటు వేయగా 3.69 శాతం, ఎల్లారెడ్డిలో 13,265 మంది ఓటర్లకు 1,182 మంది ఓటుహక్కు వినియోగించుకోగా 8.91 శాతం, బాన్సువాడలో 24,188 మంది ఓటర్లకు 2,296 మంది ఓటుహక్కు వినియోగించుకోగా 9.49 శాతం, బిచ్కుంద మున్సిపాలిటీలో 12,789 మంది ఓటర్లకు 1,830 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోగా 14.34 పోలింగ్ శాతం నమోదైంది. బిచ్కుందా మున్సిపాలిటీలో అత్యధికంగా 14.34 పోలింగ్ నమోదు కాగా అత్యల్పంగా కామారెడ్డి మున్సిపాలిటీ లో కేవలం 3.69 శాతం మే పోలింగ్ నమోదయింది ఓటర్లను పోలింగ్ బూత్లకు తీసుకురావడానికి



కౌన్సిలర్ అభ్యర్థులు నానా పాటలు పడుతున్నారు తొందరగా వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు అభ్యర్థుల అంచర్లు ప్రత్యేక ఆటోలో ఓటర్లను పోలింగ్ బూత్లకు తరలించారు పోలింగ్ కేంద్రాల్లో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు ఓటర్ జాబితా ఓటర్ స్లిప్పులతో సిబ్బందికి కేంద్రాలలో నియమించారు వృద్ధులకు వికలాంగులకు ప్రత్యేకంగా వీల్ చైర్లను అందుబాటులో ఉంచారు.

**మున్సిపల్ చైర్మన్ గిరి బిజెపి పార్టీ దే ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి**

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పలువురు నాయకులు పోలింగ్ కేంద్రాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు కామారెడ్డి ఎమ్మెల్యే



కాటేపల్లి వెంకటరమణారెడ్డి బతుకమ్మ కుంటలోని 54వ పోలింగ్ బూత్ లో ఉదయం 8 గంటలకు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కామారెడ్డి మున్సిపాలిటీ లో బిజెపి అత్యధిక స్థానాలు గెలుచుకొని చైర్మన్ పీఠాన్ని కలుస్తాం చేసుకోబోతుందన్నారు.

**కామారెడ్డిలో ఓటు హక్కు వినియోగించుకున్న షబ్బీర్ అలీ**

కామారెడ్డి గంజి పాఠశాలలో ఉదయం 10 గంటలకు 150వ పోలింగ్ బూతులో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కామారెడ్డి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కైసం చేసుకోబోతుందన్నారు .

## పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి , ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక):

జిల్లాలోని మున్సిపాలిటీల్లో ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె హైమావతి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దుబ్బాక మున్సిపాలిటీలోనీ టిటిడి కళ్యాణ మండపం దగ్గర మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కళాశాలలోనీ పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటింగ్ సరళి ముగిసిన తర్వాత స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం ప్రతిదీ చెక్ చేసుకుని బ్యాలెట్ బాక్స్ లాక్ వేసి, సీల్ వేసి ఏ ఒక్క మెటీరియల్ కూడా మర్చిపోకూడదు సూచించారు. జోనల్ రూట్ ఆఫీసర్ ద్వారా మీకు కేటాయించిన వాహనం పోలీస్ ఎస్కార్ట్ ద్వారానే రిసెప్షన్ సెంటర్ కి వెళ్ళాలని తెలిపారు. రిసెప్షన్ సెంటర్లో అన్ని అరేంజ్మెంట్ లు చూసుకుని బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచాలని తెలిపారు. పోలింగ్ సిబ్బంది అందరికీ రాత్రి భోజన సదుపాయాల్లో ఎలాంటి లోటు రాకుండ చూసుకోవాలని



అలాగే వారు వారి స్వగృహాలకు వెళ్లడానికి ఆయా రూట్ ల వారిగా బస్సు సౌకర్యం కల్పించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ లోని పలు



- పోలింగ్ కేంద్రాల ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతం.

పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 11 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రామగుండం కార్పొరేషన్ పరిధిలో జ్యోతి నగర్ టిటిఎస్ జడ్.పి.హెచ్.ఎస్, పిటిఎస్ ఎన్టిపిసి ఎస్.టి క్లెయిర్స్, గౌతమ్ నగర్ లోని ప్రగతి పాఠశాల, రాంనగర్ లోని హాట్ హై స్కూల్, అమరావతి హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్



పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల వరకు లక్షా 01 వేయి 470 మంది (56.49) శాతం తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారన్నారు. ఉదయం 9 గంటల వరకు 9.5%, 11 గంటలకు 24.31%, 1 గంట వరకు 42.12% పోలింగ్ నమోదైందని, 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకోనున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తామన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్ లను పటిష్ఠ భద్రతతో స్ట్రాంగ్ రూం కు తరలించే విధంగా ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట రామగుండం తహసిల్దార్ ఈశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో దొంగ ఓట్ల కలకలం

కామారెడ్డి , ఫిబ్రవరి 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)

కామారెడ్డి పట్టణంలో దొంగ ఓట్లు కలకలం సృష్టించాయి. పట్టణంలోని 8వ వార్డులో ఓ వ్యక్తి దొంగ ఓటు వేయడానికి వచ్చాడని అతన్ని పట్టుకుని బయటకు పంపించారు. 9వ వార్డులో దొంగ ఓట్లు వేస్తున్నారన్న సమాచారంతో బీజేపీ నాయకులు నిఘా పెట్టారు. దేవునిపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దేవునిపల్లిలో ఓటు వినియోగించుకుని 9వ వార్డులో ఓటు వేయడానికి రావడంతో బీజేపీ అభ్యర్థి నరేందర్ రెడ్డి అతడిని పట్టుకున్నాడు. దాంతో కాంగ్రెస్, బీజేపీ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో ఇరువర్గాల దాడిలో పలువురికి గాయాలయ్యాయి. బీజేపీ కార్యకర్త తలకు బలమైన గాయం కావడంతో రక్తస్రావం అయింది. దాంతో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.



# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**– సిఐటియు జిల్లా అధ్యక్షుడు జాజాల రుద్ర కుమార్.**

రాజేంద్రనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 11 తెలంగాణ పత్రిక.

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా బుధవారం నాడు శంషాబాద్ మున్సిపల్ అంబేద్కర్ చౌరస్తాలో సిఐటియు నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు జాజాల రుద్ర కుమార్ పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని ఆయన అన్నారు. సందర్భంగా మోడీ సర్కారు కార్మికుల పట్ల వివక్ష చూపి కార్మికులకు అనుకూలంగా ఉన్నటువంటి 29 రకాల కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా మార్చి కార్మికుల బతుకులతో ఆటలాడుకుంటున్నారని అన్నారు ఈ కోడ్ల ఉద్దేశం కనీస వేతనం అడగకూడదు ఈఎస్ఐ పిఎఫ్ ఇస్తే తీసుకోవాలి లేకుంటే లేదు చట్ట ప్రకారం వచ్చే బెనిఫిట్స్ అన్ని రద్దు అవుతుంది పని గంటలు పెంచుతుంది సెలవు దినాలు అడిగే హక్కు లేకుండా పోతుందని యూనియన్ పెట్టుకోకూడదని నిబంధన ఉంటుంది ఒకవేళ యూనియన్ పెట్టుకుంటే కచ్చితంగా 100 మంది కార్మికులు ఉండాలని నిబంధనలు పెట్టారు. తీసివేసిన చర్చలు పెట్టి మాట్లాడే హక్కు లేకుండా పోతుంది ఇట్లా ఎన్నో రకాల నిబంధనలు పెట్టి కార్మికుల ఏ హక్కులు లేకుండా చేయటమే ఈ కోడ్ల ఉద్దేశమని ఆయన అన్నారు. అందుకోసమే మన దేశంలో అన్ని కార్మిక సంఘాలు ఏకమై ఈ యొక్క దేశవ్యాప్త సమ్మెను ప్రకటించారు అయినా ప్రభుత్వం చెవిన పెట్టకుండా కార్మికులకు వ్యతిరేకంగా పనిచేయటమే తన వంతుగా పెట్టుకుందని అన్నారు



అందుకోసం రేపు 12న జరగబోయే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఈ జీపు జాత సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు నీరటి మల్లేష్ సిఐటియు ట్రాన్స్పోర్ట్ రంగం జిల్లా నాయకులు కాలే రవి బీసీ డబ్ల్యూ జిల్లా నాయకుడు బచ్చలకూర స్వామి సిఐటియు జిల్లా నాయకులు ఎం మోహన్ శంషాబాద్ సిఐటియు శ్రామిక మహిళా నాయకురాలు స్వప్న సిఐటియు శంషాబాద్ మండల శ్రామిక నాయకురాలు లత శంషాబాద్ మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు టీఎస్ ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు పి యాదమ్మ గోపాల్ సాగర్ సత్తయ్య రవిల సునీత పద్మ యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో మహిళలకు లాబదాయకం

పోతంగల్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 11.

పోతంగల్ మండలంలోని బాకర్ ఫారం లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పై మహిళలకు అవగాహన సదస్సును నిర్వహించారు. డాక్రా మహిళల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడేందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఎంతగానో ఉపయోగపడతాయని మహిళలు శ్రద్ధ చూపాలని గ్రామ సర్పంచ్ కనకమెడల శ్రీనివాసరావు సూచించారు. డ్వాక్రా మహిళలకు బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు ఎంతో శ్రద్ధ చూపుతున్నాయని డాక్రా మహిళలు ప్రవేట్ ఫైనాన్స్ లను ఆశ్రయించి నష్టపోకూడదని అన్నారు. పోతంగల్ మండలం, బాకర్ ఫారం డ్వాక్రా సంఘ భవనంలో మహిళలతో ప్రత్యేక సమావేశాన్ని ఏపీఎం భాస్కర్ నిర్వహించారు. 15 గ్రూపులకు ఇప్పటికే మహిళలకు 76లక్షల రూపాయల రుణాలను అందించమని, మరో 20 లక్షల రూపాయలు రుణాలు ఇప్పించేందుకు తమ సిద్ధంగా ఉన్నామని, రుణాలు తీసుకున్నా వారు సద్వినియోగం చేసుకొని తిరిగి రుణాలు చెల్లింపులోనూ ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. శ్రీనిధి నుండి కూడా వడ్డీ లేని రుణాలను 7:30 లక్ష రూపాయలు మహిళలకు అందించామన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకునే వారికి 40000 చొప్పున ఆరు శాతం వడ్డీతో రుణాలు అందించే వీలుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని అత్యధిక లాభాలను గడించే వీలుంటుంది అన్నారు. మహిళలు తయారు చేసే ఆహార పదార్థాలు అమ్ముకునేందుకు నిజామాబాద్ ఇలాంటి పట్టణాల్లో ప్రత్యేక కేంద్రాల్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పీఎం ఎఫ్ ఈ ఎం ఈ పథకంలో మహిళలకు పరిశ్రమలను ఏర్పాటు చేసుకున్నందుకు రుణాలు



అందించే వీలుందని 35% సబ్సిడీ కూడా పొందవచ్చని ఏపిఎం భాస్కర్ మహిళలకు వివరించారు. గ్రామ సంఘములు సైతం 11 లక్షల రూపాయలు ఉన్నాయని అవసరమైన మహిళలకు రుణాలు కూడా అందిస్తున్నట్లు వివో ఏ రమేష్ తెలిపారు. తమ గ్రామంలోని డాక్రా మహిళలు ప్రతి ఒక్కరు చైతన్య వంతులని రుణాల విషయంలో ఎటువంటి అనుమానాలు లేకుండా మహిళలకు మరిన్ని రుణాలను అందించి మహిళా సంఘాల్లో అభివృద్ధి బాటలో నడిపించాలని గ్రామ సర్పంచ్ కనకమెడల శ్రీనివాసరావు కోరారు. రుణాల చెల్లింపులను పూర్తిస్థాయిలో మహిళలు చెల్లించే విధంగా తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం భాస్కర్ సిసి రమేష్, శ్రీనిధి మేనేజర్ సుభాష్, మహిళా సంఘం అధ్యక్షురాలు సుజాత, అంగన్వాడి టీచర్, తరంగిణి, విమల, శకుంతల, లక్ష్మీబాయి, మంజుల,విజయలక్ష్మి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్






(ములుగు ఫిబ్రవరి11 తెలంగాణ పత్రిక)

ములుగు కొత్త మున్సిపాలిటీలోని వార్డు నెం.14, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని పేర్కొన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు చేరుకొని నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించి స్థానిక సుపరిపాలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉదయం 7:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవకాశం ఉందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించామని తెలిపారు. దివ్యాంగులు మరియు వృద్ధుల సౌకర్యార్థం ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ర్యాంపులు ఏర్పాటు చేసి వీల్‌చైర్లు అందుబాటులో ఉంచామని వెల్లడించారు.

# బోధన్ పట్టణంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సబ్ కలెక్టర్ వికాస్ మహా

తెలంగాణ పత్రిక బోధన్ మండలం. ఫిబ్రవరి 11.

నిజాంబాద్ జిల్లా బోధన పట్టణంలోని సరస్వతి నగర్ లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన భోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహా సరస్వతి నగర్ ప్రాంతంలో ఉన్న విజేత జూనియర్ కాలేజ్ లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలు నెంబర్.97.98. 99.లను బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మాతో అధికారులు పరిశీలించడం. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఓటింగ్ ప్రక్రియను ఆయన సమీక్షించారు పోలింగ్ ప్రశాంతంగా సజావుగా కొనసాగుతోందని అధికారులు సబ్ కలెక్టర్కు వివరించారు అలాగే పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మౌలిక వసతులు భద్రత ఏర్పాట్లు ఓటర్లకు కల్పిస్తూ సౌకర్యాల పై సబ్ కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ప్రశాంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచనలు భోధన్ సబ్ కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ కృష్ణ



జదవ్ ఎమ్మార్వో విట్టల్ ఆయన వెంట ఉన్నారు.

## సీఎం కప్ కామారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ ఫైనల్ విన్నర్ మాన్యశ్రీ



కామారెడ్డి , ఫిబ్రవరి 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సీఎం కప్ లో భాగంగా కామారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో కుమారి గందే మాన్యశ్రీ ప్రశాంత్ అద్భుత ప్రతిభని ప్రదర్శించి ప్రథమ విజేతగా నిలిచిందని, కామారెడ్డి జిల్లా సింగిల్స్ అండర్-19 బాలికల విభాగం, మిక్సడ్ డబుల్స్ విజేతగా రాష్ట్ర స్థాయి సీఎం కప్ కి ఎన్నికైందని కామారెడ్డి బ్యాడ్మింటన్ అసోసియేషన్ కోచ్ సందీప్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీఆర్ స్కూల్ యాజమాన్య, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు జ్యోత్స్న ప్రశాంత్ తదితరులు అభినందనలు తెలిపారు.

## ఓటమి భయంతో బీజేపీ కార్యకర్తల పై దాడులకు తెగబడిన కాంగ్రెస్ గుండాలు

కామారెడ్డి, ఫిబ్రవరి 11, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి పట్టణం 9 వ వార్డులో వి ఆర్ కె జూనియర్ కళాశాల వద్ద దొంగ ఓటు వేయటానికి వచ్చిన వారిని అడ్డుకున్నందుకు బీజేపీ కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు ఉరుదొండ రవి, ఉరుదొండ ప్రవీణ్, జంగం మణి లతో పాటు 12 మంది ప్రత్యక్ష దాడి చేయటం జరిగింది. ముగ్గురు బీజేపీ కార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యా బిజెపి నాయకులు నరేందర్ రెడ్డి తెలిపారు.

## మల్లారెడ్డిపల్లిలో రేగుపండ్ల కోసం వెళ్లి, ఆకస్మికంగా బావి లో పడి బాలుడు మృతి..

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 11( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో తేదీ 10-2 -2026 రోజున ఉదయం 8 గంటలకు ఈర్నాల శారద ఫిర్యాదీ మరియు ఆమె భర్త ఇద్దరు కూలి పనికి వెళు_న్న సమయంలో ఫిర్యాదీ కొడుకు ఈర్నెల రాజు (11) 6 వ తరగతి ఇంటి వద్దనే ఉన్నాడని,తిరిగి సాయంత్రం 5 గంటలకు ఫిర్యాది, తన భర్త పని ముగించుకుని ఇంటికి వచ్చేసరికి తన కొడుకు రాజు ఇంటి వద్ద కనిపించలేదు. వెంటనే రాజు గురించి చుట్టుపక్కల అంతా వెతికిన ఆచూకీ దొరకలేదు దాంతో దగ్గరలో ఉన్న కొలిపాక శ్రీనివాస్ పొలంలో గల భావి వద్ద వెళ్లి చూడగా అక్కడ చీకట్లో రాత్రి 12 గంటల సమయంలో అక్కడ రెగు చెట్టు వద్ద చెప్పులు కనిపించగా ఫిర్యాధి రాజు చెప్పులుగా గుర్తించగా తెల్లవారి బావి నీటిని బయటకు తీయగ ఫిర్యాధి కొడుకు ఈర్నల రాజు నీటిలో పడి మునిగి చనిపోయి ఉన్నాడు. మృతుడు బావి దగ్గర ఉన్న రేగు పండ్ల కోసం వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి బావి లో పడి నీటిలో మునిగి చనిపోయినాడు అని దరఖాస్తు చేయగా ,ఇట్టి విషయంలో కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించి దర్యాప్తు ప్రారంభించ నైనదని, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

## దేశవ్యాప్త సమ్మెకు ఫెడరేషన్ మద్దతు

రాజేంద్రనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 11 తెలంగాణ పత్రిక.

కేంద్రంలోని బీజేపీ సర్కార్ అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రేపు గురువారం జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర కమిటీ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ పి. రాంచందర్, ప్రధానకార్యదర్శి బి.బసవపున్నయ్య మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరించడాన్ని ఖండించారు. మోడీ సర్కారు తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. రద్దయిన 29 చట్టాల్లో జర్నలిస్టులకు సంబంధించి రెండు చట్టాలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. జర్నలిస్టుల కనీస వేతనాలకు సంబంధించి గురుబక్ష్ మతీజియా వేజ్ బోర్డు సిఫారసులను అమలుచేయించకపోగా, ఉన్న చట్టాన్ని కోడ్ లు గా మార్చి పాత్రికేయరంగాన్ని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. జాతీయ కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మెలో రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ జిల్లా కేంద్రాల్లో జర్నలిస్టులు భారీ సంఖ్యలో పాల్గొని సమ్మెను పిలుపునిచ్చారు. కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 12న హైదరాబాద్లోని ఇందిరాపార్క్ వద్ద ఉదయం 11 గంటలకు జరిగే సమ్మెలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## పేదవాడి సొంతింటి కల నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



కామారెడ్డి ,ఫిబ్రవరి 11, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేసి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి అన్నారు బుధవారం దోమకొండ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్లకు ముగ్గురు పోసి నిర్మాణ పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఇద్దరమ్మా కమిటీ సభ్యుడు నర్సింలు రాజేందర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి యాదగిరి హౌసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల వనదుర్గామాత ను దర్శించుకున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు





పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి 11:(తెలంగాణ పత్రిక)

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాత ను బుధవారం రోజు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు,సిబ్బంది పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు శంకర్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గర్భాలయంలో ఎమ్మెల్యే ను ఆలయ సిబ్బంది శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట నాగ్సన్‌పల్లి ఉపసర్పంచ్ ఎండీ. సిరాజ్,ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఇతర మండలాలకు ఇసుక రవాణా ఆపండి

- మెల్లూరు సర్పంచ్ రంగారెడ్డి



వెల్దుర్తి మండల ప్రతినిధి,ఫిబ్రవరి 11 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండలం మెల్లూరు గ్రామంలోని హల్దీ వాగు నుండి ఇతర మండలా కు ఇసుక రవాణాను ఆపాలని మెల్లూరు సర్పంచ్ రంగారెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం గ్రామ సమీపంలోని హల్ది వాగులో విచ్చలవిడిగా ఇతర మండలాల నుండి ఇసుక నింపేందుకు ట్రాక్టర్లు వాగులోకి రాగా వాటిని అడ్డుకొని మెల్లూరు గ్రామస్తులతో కలిసి వెనక్కు పంపారు. వెల్దుర్తి మండలంలోని చుట్టుపక్కల గ్రామాలకు ప్రభుత్వ గృహ నిర్మాణ లకు ఇసుక తరలిస్తే సరేనని అలాకాకుండా ఇతర మండలాలకు తమ గ్రామం నుండి ఇసుకను తరలిస్తే భూగర్భ జలాలు అడగంటి త్రాగు , సాగు,నీటి సమస్య ఏర్పడుతుందని తెలిపారు. అంతేకాకుండా గ్రామ సమీపంలోని హల్ది వాగులో ఇసుక నిలువలు ఎప్పటికీ తక్కువగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

- ప్రచార రథాన్ని ప్రారంభించిన ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి

ఆత్మకూరు, ఫిబ్రవరి 11: (తెలంగాణ పత్రిక):

బాల్య వివాహాలను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు షేర్ ఎన్జీవో సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన బాల్య వివాహాల నిర్మూలన ప్రచార కార్యక్రమంలో భాగంగా అవగాహన రథాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో బాల్య వివాహాలు జరిగే పరిస్థితులు గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. బాలికల పుట్టిన తేదీలను మార్పులు చేసి వివాహాలు జరిపే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. అలాంటి ఘటనలు వెలుగులోకి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సమాజంలో ఆడపిల్లలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని ఆయన అన్నారు. గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు బాల్య వివాహాలు జరగకుండా పర్యవేక్షణ చేయాలని సూచించారు. బాల్య వివాహాలు బాలికల విద్య, ఆరోగ్యం, శారీరక మరియు మానసిక ఎదుగుదలపై తీవ్ర



ప్రతికూల ప్రభావం చూపుతాయని వివరించారు. ఈ నేపథ్యంలో బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రభుత్వం పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని, బాలికల విద్యను ప్రోత్సహిస్తూ ఉచిత విద్యా అవకాశాలను అందుబాటులోకి తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి యోగిత, షేర్ ఎన్జీవో డైరెక్టర్ గోపాల్ రెడ్డి, కోఆర్డినేటర్ శిరీష, వరంగల్ సిడబ్ల్యూసీ చైర్‌పర్సన్ వసుధ, సభ్యురాలు మధు, హనుమకొండ సిడబ్ల్యూసీ సభ్యుడు సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి, కమ్యూనిటీ మొబిలైజర్లు జ్ఞానేశ్వరి, జగన్, చామంతి, జమున, ప్రశాంతి, కల్పన, ప్రభాకర్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెకు టిడబ్ల్యూజేఎఫ్ మద్దతు సయ్యద్ వలి

ఆత్మకూరు: ఫిబ్రవరి 11, (తెలంగాణ పత్రిక):

గురువారం కేంద్రంలోని బిజెపి సర్కార్ అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గురువారం 1200 జరగనున్న దేశవ్యాప్త సమ్మెకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ( టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా కమిటీ మద్దతు ప్రకటించిందని జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యుడు సయ్యద్ వలి గురువారం ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కార్డులను వెంటనే అర్థం చేయాలని డిమాండ్ చేశారు రద్దయిన 29 చట్టాల్లో జర్నలిస్టులకు సంబంధించిన రెండు చట్టాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. జర్నలిస్టు కనీస వేతనాలకు సంబంధించి గురుబక్స మతీజియా వేజ్ బోర్డు సిఫారసులను అమలు చేయకపోగా ఉన్న చట్టాన్ని కోడ్ లో మార్చి పాత్రికేయరంగాన్ని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. జాతీయ కార్మిక సంఘాల చేపట్టిన సార్వత్రిక సమ్మెకు మండల కేంద్రాల్లో ఉన్న జర్నలిస్టులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మికులకు కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గురువారం ఉదయం ఆత్మకూర్ మండల కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమానికి జర్నలిస్టు మిత్రులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.




## పర్యావరణ హిత మోడల్, గ్రీన్ పోలింగ్ స్టేషన్లను సందర్శించిన జనరల్ అబ్జర్వర్

వరంగల్ జిల్లా ప్రతినిధి/ నర్సంపేట/ ఫిబ్రవరి 11 తెలంగాణ పత్రిక

మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జనరల్ అబ్జర్వర్ కే. శివకుమార్ నాయుడు నర్సంపేటలో ఏర్పాటు చేసిన పర్యావరణ హిత మోడల్ పోలింగ్ స్టేషన్ గ్రీన్ పోలింగ్ స్టేషన్‌లను బుధవారం సందర్శించారు. ఎన్నికల ఏర్పాట్లు, సౌకర్యాలు, పోలింగ్ ప్రక్రియ నిర్వహణ పై ఆయన సమీక్ష నిర్వహించారు. ఓటర్లకు అందిస్తున్న సౌకర్యాలు, పారదర్శకత, భద్రతా చర్యలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. గ్రీన్ పోలింగ్ స్టేషన్‌లో చేపట్టిన పర్యావరణహిత చర్యలు, పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలను ఆయన అభినందించారు. మోడల్ పోలింగ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మౌలిక వసతులు, ప్రత్యేక ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, జీఎం




ఇండస్ట్రియల్ నరసింహమూర్తి తదితర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

- సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో కలిపి మొత్తం పోలింగ్ 77.70 శాతం నమోదు
- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11, తెలంగాణ పత్రిక

జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా పోలింగ్ 77.70 శాతం నమోదు అయిందని పేర్కొన్నారు.

పోలింగ్ శాతం..

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39,942 మంది పురుషులు, 42,011 మంది మహిళా ఓటర్లు, 06 ఇతర ఓటర్లు ఉండగా, 30, 466 పురుషులు, 33,091 మహిళలు, ఇతరులు 05 మొత్తం 63,562 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.55 పోలింగ్ శాతం నమోదు అయింది. అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలో 19,580 మంది పురుషులు, 21,279 మంది మహిళా ఓటర్లు, 18 ఇతర ఓటర్లు ఉండగా, 14,801 పురుషులు, 17,070 మహిళలు, ఇతరులు 10 మంది మొత్తం 31,881 మంది ఓటు హక్కు వినియోగించు కున్నారు. పోలింగ్ శాతం 77.99 నమోదు అయింది. జిల్లాలోని రెండు మున్సిపాలిటీల్లో కలిపి 1,22,836 మంది ఓటర్లు ఉండగా, 95,443 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లా మొత్తం పోలింగ్ శాతం 77.70 నమోదు అయింది. సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసిన కుసుమ రామయ్య ఉన్నత పాఠశాల అలాగే సిరిసిల్ల గీతా నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మున్సిపల్ పరిధిలోని ఇప్పలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. హెల్ప్ డెస్క్, మెడికల్



క్యాంప్‌ను, ఓటింగ్ సరళిని సందర్శించి అధికారులతో మాట్లాడారు. అనంతరం వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో .. అలాగే 20 వ వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రంలో పరిశీలించారు. వేములవాడ లోని సినారె కళామందిరంలో రిసెప్షన్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం గాంధీ నగర్ లోని గ్రీన్ పోలింగ్ కేంద్రంలో పరిశీలించారు. పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్ ,తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్, టీపీఓ అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ఎంతో వైభవంగా ముస్తాబౌతున్న శివాలయాలు

నర్సంపేట/నెక్కొండ/ ఫిబ్రవరి తెలంగాణ పత్రిక

మహాశివరాత్రి మహోత్సవానికి నర్సంపేట నియోజకవర్గంలో నెక్కొండ మండలం నల్లబెల్లి మండలం మేడ పెల్లి శివాలయాలు భక్తిరసంతో ముస్తాబవుతున్నాయి. కాకతీయుల కాలం నాటి చారిత్రక కట్టడాలైన పలు గ్రామాల శివాలయాలు శివనామస్మరణతో మారుమోగుతున్నాయి. ముఖ్యంగా పనికర గ్రామంలోని పురాతన శివాలయం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఆలయ ప్రాంగణం శుభ్రపరిచిన భక్తులు పూలతో, తోరణాలతో, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరిస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఉదయం నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు, రుద్రాభిషేకాలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. తమకు తోచిన తీర్థప్రసాదాలు సమర్పిస్తూ, ఓం నమఃశివాయ నినాదాలతో గ్రామం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోనుంది. సాయంత్రం వేలాది దీపాలతో ఆలయం ప్రకాశవంతమై, భక్తుల హృదయాలలో భక్తి జ్యోతి వెలిగించనుంది. పూర్వకాలం నుండి కొనసాగుతున్న ఈ శివరాత్రి తంతును గ్రామస్తులు యథావిధిగా కొనసాగిస్తూ, తరతరాలకు ఆధ్యాత్మిక వారసత్వాన్ని అందిస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా నెక్కొండ మండలం



లోని శివాలయాలు భక్తజన సందోహంతో కిటకిటలాడనున్నాయి. హర హర మహాదేవ శంభో! శంకర అంటూ ప్రతి భక్తుడు గ్రామంలో శివనామస్మరణ చేస్తుంటారు.

# జగిత్యాల నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు





- 10 11 వార్డులో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తనిఖీలు
- ఎలక్షన్ బూత్ వద్ద భారీ బందోబస్తు

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 11 జగిత్యాల జిల్లా ప్రతినిధి

పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్న పోలింగ్ అధికారులతో సిబ్బందితో మాట్లాడి అక్కడ ఉన్న పరిస్థితి అడిగి తెలుసుకున్నారు అనంతరం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఎన్నికలవేళ భద్రత వ్యవస్థను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని ఎలాంటి అవాంఛనీయాలు ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు సమస్య ఆత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలని మోహరించి నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని చెప్పారు. ఓటర్ ఇలాంటి భయంధారాలకు గురి కాకుండా స్వేచ్ఛగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.

# పరకాలలో పోలింగ్ ప్రశాంతం కలెక్టర్ స్నేహ శబరీష్

ఫిబ్రవరి, 11 తెలంగాణ పత్రిక

హనుమకొండ జిల్లాలోని పరకాల మున్సిపాలిటీ లో 22 వార్డు స్థానాలకు గాను బుధవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పరకాల మున్సిపాలిటీ పరిధిలో 44 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పోలింగ్ కేంద్రాలలో ఉదయం 7 నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ సాగింది. ఆయా వార్డుల పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డు స్థానాలకు గాను 44 పోలింగ్ కేంద్రాలలో నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా సాగినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. పోలింగ్ 80.16 శాతం నమోదయినట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీ 13 వార్డులను సమస్యాత్మకంగా గుర్తించామని, వీటి పరిధిలో 26 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రశాంతంగా సాగేందుకు మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో వంద శాతం వెబ్ కాస్టింగ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ప్రశాంతంగా పోలింగ్ కొనసాగేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరకాల మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 26,784 ఓటర్లు ఉండగా 21469 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని వెల్లడించారు. ఉదయం 9 గంటల వరకు 2589 ఓటర్లు ఓటు వేయగా (9.67 శాతం), ఉదయం 11 గంటల వరకు 5904 మంది ఓటర్లు (22.04 శాతం), మధ్యాహ్నం ఒంటిగంట వరకు 14333 మంది ఓటర్లు(53.51 శాతం), మధ్యాహ్నం 3 గంటల వరకు 18789 ఓటర్లు ( 70.15శాతం ), సాయంత్రం ఐదు గంటల వరకు 21469 ఓటర్లు ఓటు వేయగా పోలింగ్ 80.16 శాతంగా నమోదయింది.

**పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్**

పరకాల మున్సిపాలిటీ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ సందర్శించారు. వెలమవాడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో (మూడో వార్డు)ఆరో పోలింగ్ కేంద్రాన్ని.. మోడల్ పోలింగ్ కేంద్రంగా అధికారులు ఏర్పాటు చేయగా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ ఎన్.రవి పరిశీలించారు. మోడల్ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సరళిని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రాజిపేటలోని ప్రాథమిక పాఠశాలల్లో ఏర్పాటుచేసిన 11, 12 పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ సందర్శించారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో కొనసాగిన పోలింగ్ ప్రక్రియ గురించి కలెక్టర్ పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ



సందర్భంగా అధికారులకు కలెక్టర్ పలు సలహాలు సూచనలు చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పరకాల మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా అధికారులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ తో పాటు పరకాల ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ, పరకాల మున్సిపాలిటీ కమిషనర్ అంజయ్య, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపిడీవో రవీందర్, ఇతర అధికారులు ఉన్నారు.

**పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు శివ కుమార్ నాయుడు**

రెండో సాధారణ మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా పరకాలలో పోలింగ్ ప్రక్రియ ను జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు కె. శివకుమార్ నాయుడు పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లోని పోలింగ్ కేంద్రాలు, ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**స్ట్రాంగ్ రూమ్ కు బ్యాలెట్ బాక్స్ లు, పోలింగ్ సామగ్రి తరలింపు**

పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని పరకాల లోని గణపతి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ కు పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య అధికారులు తరలించారు. 22 వార్డుల సంబంధించి 44 పోలింగ్ కేంద్రాల వారీగా బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామగ్రితో ఎన్నికల సిబ్బంది స్ట్రాంగ్ రూమ్ నకు చేరుకున్నారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్ట పోలీస్ భద్రత ఏర్పాటు చేశారు. ఇక్కడే ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం వద్ద ఈనెల 13వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుందని తెలిపారు.

# పేద ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం ఎమ్మెల్యే నాయిని.



ఫిబ్రవరి, 11 తెలంగాణ పత్రిక

పేద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా కొండంత అండగా నిలుస్తోందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.హనుమకొండ గోకుల్ నగర్ లోని అంబేద్కర్ భవన్‌లో బుధవారం హనుమకొండ, కాజీపేట మండలాలకు సంబంధించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మొత్తం 159 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 1,59,18,444 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఆడబిడ్డల వివాహాల కోసం తల్లిదండ్రులు అప్పుల పాలు కాకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన ఆశయమని పేర్కొన్నారు. గతంలో పెళ్లిళ్లు చేయాలంటే పేదలు పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈ పథకం ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా ఆర్థిక సాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి అర్హుడికి రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.అనంతరం లబ్ధిదారులతో ముచ్చటించిన ఎమ్మెల్యే, ప్రభుత్వం అందిస్తున్న ఈ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు ప్రజాస్వామ్యమునకు పచ్చని పండుగ కావాలి కలెక్టర్.



ఫిబ్రవరి, 11 తెలంగాణ పత్రిక

మునిసిపల్ ఎన్నికలను ప్రజాస్వామ్యానికి పచ్చని పండుగగా మార్చాలనే లక్ష్యంతో వరంగల్ జిల్లా పరిపాలన వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. పోలింగ్ శాతాన్ని పెంచడంతో పాటు ఓటర్లలో పర్యావరణ చైతన్యం కల్పించేందుకు ఏర్పాటు చేసిన హరిత, పర్యావరణ హిత పోలింగ్ స్టేషన్లను బుధవారం వర్ధన్నపేట, నర్సంపేట పట్టణాలలో కలెక్టర్ స్వయంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు చేరువ చేయడం తో పాటు పర్యావరణ పరిరక్షణపై బాధ్యతను పెంపొందించేందుకు హరిత పోలింగ్ కేంద్రాలు, ప్లాస్టిక్ రీసైక్లింగ్ విధానం, సాలిడ్ వెస్ట్ మేనేజ్‌మెంట్, శానిటేషన్ అంశాలతో ప్రత్యేక పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వర్ధన్నపేట పట్టణంలోని ఫిరంగిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన హరిత పోలింగ్ కేంద్రం పచ్చదనం, పరిశుభ్రత, పర్యావరణహిత అలంకరణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్లాస్టిక్ రీసైక్లింగ్ అంశంతో రూపొందించిన ప్రత్యేక స్టేషన్‌లో అవగాహన బోర్డులు, సందేశాలు ఓటర్లను ఆలోచింపజేశాయి. ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకొని, ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ల వద్ద ప్రజాస్వామ్య క్షణాలను స్మరించుకున్నారు. ఓటు వేసిన ప్రతి ఓటరికి కలెక్టర్ పెన్‌తో పాటు "ఓటు" రిస్ట్ బ్యాండ్ అందించడం విశేషంగా నిలిచింది. నర్సంపేట పట్టణంలో ఆర్డీఓ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హరిత పోలింగ్ స్టేషన్, బొందబడి ప్రభుత్వ పాఠశాలలో ప్లాస్టిక్ రీసైక్లింగ్ ప్రత్యేక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో నిత్యావసర వస్తువుల తయారీ ప్రదర్శనలు ఏర్పాటు చేసి, పునర్వినియోగ ప్రాధాన్యతను చాటి చెప్పారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరాన్ని వివరించే సందేశాలు ప్రజల్లో చైతన్యం రేకెత్తించాయి. ఈ ప్రత్యేక ఏర్పాట్ల ద్వారా ఓటింగ్ ప్రక్రియను మరింత ఆహ్లాదకరంగా, బాధ్యతాయుతంగా మార్చడమే కాకుండా పోలింగ్ శాతాన్ని పెంచడమే ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. "ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి బలమైన పునాది. ఓటు వేయడం మన హక్కు మాత్రమే కాదు, మన భవిష్యత్తు పట్ల మన బాధ్యత కూడా" అని ఆమె అన్నారు. ఈ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు వల్ల వోటింగ్ శాతం పెరుగుతుం దని కలెక్టర్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి,జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, ఆర్డీవోలు సుమా, ఉమారాణి, జిల్లా నోడల్ అధికారులు భాగ్యలక్ష్మి, పుష్పలత, తహశీల్దార్లు విజయ్, రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపల్ పోరు.

- పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల సునామీ రికార్డు స్థాయి ఓటింగ్ నమోదు.



ఫిబ్రవరి, 11 తెలంగాణ పత్రిక

హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల పోలింగ్ పర్వం అత్యంత ఉత్సాహపూరితంగా, ప్రజాస్వామ్య స్ఫూర్తి విరాజిల్లేలా ముగిసింది. ఉదయం నుంచే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాలకు భారీగా తరలిరావడంతో పట్టణాల్లో పండుగ వాతావరణం నెలకొంది.హుజూరాబాద్ మున్సిపాలిటీలో సాయంత్రం 5 గంటల సమయానికి పోలింగ్ శాతం కళ్లు చెదిరేలా 81.47 శాతానికి చేరుకుంది. ఇక్కడ మొత్తం 24,060 మంది ఓటర్లు తమ తీర్పును బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తం చేయగా, మహిళా ఓటర్లు 12,409 మంది పాల్గొని పురుషుల (11,648) కంటే పైచేయి సాధించడం విశేషం. మరోవైపు జమ్మికుంట మున్సిపాలిటీలో సైతం ఓటర్ల చైతన్యం వెల్లువెత్తింది, అక్కడ సాయంత్రానికి 79.81 శాతం ఓటింగ్ నమోదైంది. జమ్మికుంటలో మొత్తం 27,498 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, సాయంత్రం 5 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్న వారికి అధికారులు అవకాశం కల్పించడంతో తుది ఓటింగ్ శాతం మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఎండ తీవ్రతను సైతం లెక్కచేయకుండా వృద్ధులు, నవ యువత మరియు మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో రెండు పట్టణాలు ఓటర్ల కోలాహలంతో సందడిగా మారాయి. పోలీసులు ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయగా, ఎన్నికల అధికారులు పారదర్శకతకు పెద్దపీట వేస్తూ ప్రక్రియను విజయవంతం చేశారు. భారీగా నమోదైన ఈ ఓటింగ్ శాతం అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తుండగా, ఈ 'ఓటు వెల్లువ' ఎవరిని విజేతగా నిలబెడుతుందోనన్న ఉత్కంఠ ఇప్పుడు సర్వత్రా నెలకొంది.